
ధర్మము

# పరాశర స్మృతి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుపు మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

కవితానుబంధము 7

శ్రీ

# పరాశరస్మృతి.

ఇది

రాజమహేంద్రవర సర్వకళాశాలా సంస్కృతవిద్యోపాధ్యా

యూకుండి వ్యాసమూర్తిశాస్త్రి

విరచితము.

మొదటికూర్పు 60

కాకినాడ:

సుజనరంజనీ ముద్రాక్షరశాల.

1913.

వెల రు 0-4-9.

# శ్రీపరాశర REGISTRAR OF

## ఆంధ్రము।

## ఆచారకాండము.

### ప్రథమాధ్యాయము.

ఋషులు పూర్వము హిమవత్పర్వతశిఖరమ్మున దేవదారువన గృహమున నేకాగ్రత గలిగి కూర్చుండిన వ్యాసుని నో సాత్యవతేయా! ఈ కలియుగంబున నరులకు మేలొనర్చు శౌచము, ఆచారము అనెడి ధర్మమ్ముఁ బూర్ణముగఁ దెలుపు మని యడిగిరి.

ఆ మాట విని శిష్యపరివృతుఁడు వేదధర్మశాస్త్రవిచక్షణుఁడును నగు నా మహర్షి " నే నన్నికలిధర్మమ్ముల యదార్థ మెఱుఁగను. ఎట్లీ ధర్మంబు వివరింతును? మా తండ్రియె యఱుఁగఁ దగును" అని ప్రత్యుత్తర మిచ్చెను. అనంతర మా మును లందఱు ధర్మవిశేషము దెలియఁగఁ గోరి వ్యాసమునిని ముందిడుకొని బదరికాశ్రమముఁ బ్రవేశించిరి. అది యెల్లఫలపుష్పలతలతో నిండినదియుఁ బండ్లచేతఁ బూలచేత నలంకరింపఁ బడినదియుఁ బ్రవహించునదులతోఁ గూడినదియుఁ బుణ్యతీర్థములచే శోభించునదియు మృగపక్షిధ్వనులచే నింపైనదియు దేవాలయములచే నావరింపఁ బడినదియు యక్షగంధర్వసిద్ధుల యాటపాట

లచే నలంకరింపఁ బడినదియు నై యుండెను. ఆ యాశ్రమంబున ముని సభామధ్యంబున మునిముఖ్యులు పరివేష్టింప సుఖముగఁ గూర్చుండిన శక్తిపుత్త్రుఁ డగు పరాశరుని వ్యాసుండును మునులును జేతులు మోడ్చి ప్రదక్షిణనమస్కారము లొనర్చి స్తుతివాక్కుసుమమ్ములఁ బూజించిరి. దానిచేఁ బరాశరముని మనమ్మున సంతసించి కూర్చుండిరె యాదరముతో "సుఖముగ వచ్చితిరా" యని యడిగెను, కుశలమునఁ గొఱఁత లే దని వ్యాసుం డి ట్లడుగం దొడంగెను. భక్తదయాళూ! తండ్రీ! నాభక్తిఁ గని దయైన నెయ్యమ్మున నైనను గ్రహింపఁ దగుదును. ధర్మముల నుపదేశింపుఁగు మనువు, వసిష్ఠుఁడు, కాశ్యపుఁడు, గార్గ్యుఁడు, గౌతముఁడు, ఉశనసుఁడు, అత్రి, విష్ణువు, సంవర్తుఁడు, దక్షుఁడు, అంగిరసుఁడు, శాతాతపుఁడు, హారీతుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, ఆపస్తంబుఁడు, శంఖుఁడు, లిఖితుఁడు, కాత్యాయనుఁడు, ప్రచేతుఁడును జెప్పిన ధర్మములను వింటిని. ఈ మన్వంతరంబునఁ గృతత్రేతాద్వాపరమ్ముల ననుష్ఠింపఁ బడు శ్రౌతస్మార్తము లగు నగ్నిహోత్రము మొదలగు ధర్మమ్ములు మీ వలన నెఱింగి మఱచ కున్నాను. అన్నిధర్మమ్ములును గృతయుగంబునఁ బూర్ణముగ ననుష్ఠింపఁ బడును. అవి యన్నియుఁ గలియుగంబున నశింప సాగును. కావున నాలుగువర్ణములకు సాధారణ మగు ధర్మమ్ము నించుక నకాంక్షింపుము. ధర్మవిశారదా! నాలుగు వర్ణములలోన సాధారణధర్మములఁ దెలిశినవారు చేయు సూక్ష్మము స్థూలము నని రెండు విధము లైన ధర్మములు విస్తరించి విశదపఱుపుము. వ్యాసుం డిట్లు ప్రార్థించిన పిదప మునివరుం డగు పరాశరుండు సూక్ష్మస్థూలధర్మమ్ముల నిశ్చయమును విస్తరించి వాకుచ్చెను కుమారా! నేను జెప్పెడునది వినుము. మునులారా! మీరును వినుఁడు. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ప్రతిమహాకల్పముతుదను నశించి మఱియుఁ

గల్పాదిం బుట్టుదురు. ఇట్లు వేదములను ధర్మశాస్త్రములను సదా చారములను నిర్ణయించు మునులును నాయా యుగాంతరకల్పము తుదను నశించి మఱలఁ గల్పారంభమునఁ బుట్టుదురు. వేద మెవ్వని చేతను రచింపఁ బడలేదు. వ్యాసుండు వేదవిభాగము నె చేసెను. చతు ర్ముఖుండును జగదీశ్వరుం డొసంగిన వేదమ్ములం దలంచి ప్రతిమ మహాకల్పంబునను స్మృతిగ్రంథముల రచించును. మహేశ్వరుండును వేదాభివ్యక్తిమాత్ర మొనర్చె. ప్రత్యవాంతరకల్పంబునను మన్వాదులు స్మృతులు నిర్మింతురు. అనుష్ఠాత లగు నరుల శక్తితారతమ్యముం బట్టి కృతత్రేతాద్వాపరకలియుగధర్మములు భిన్నభిన్నప్రకారము లగును. కృతయుగంబున (నుపవాసనిమిత్త శరీరశోణరూప మగు) తపంబును త్రేతాయుగంబున జ్ఞానంబును ద్వాపరంబున యజ్ఞంబును గలియుగంబున దానమును బ్రధానము లని చెప్పుదురు. కృతయుగం బున మనుధర్మములును త్రేతాయుగమున గౌతమధర్మములును ద్వాపరమున శంఖలిఖితధర్మములును గలియుగమునఁ బరాశరధర్మ ములును బ్రచురముగ ననుష్ఠింపఁ బడును.

కృతయుగంబునఁ బతితుఁ డున్న దేశమ్మును, త్రేతాయుగమ్మున నట్టి యూరిని ద్వాపరయుగంబునఁ బతితకులమును, గలియుగంబునఁ బాతకకర్తను విడువవలయును. కృతయుగంబునఁ బతితునితోఁ సంభా షణమువలననె, త్రేతాయుగంబున వాని స్పర్శమువలననె, ద్వాపర మునఁ బతితాన్నభోజనముననె, కలియుగమున స్వయముగ హింసాది కర్మములఁ జేయుటచేతనె పతితుఁ డగును. శాపము కృతయుగమునఁ దత్క్షణమును త్రేతాయుగమునఁ బదిదినములకును, ద్వాపరమున నొక నెలకును, గలియుగమున నొకసంవత్సరమునకును ఫలించును. కృత యుగమున దాతలు ప్రతిగ్రహీత లున్నచోటికిం జనియుఁ, త్రేతా

యుగంబున గ్రహీతం బిలిచియు, ద్వాపరంబున వచ్చి యాచించినను, గలియుగంబున సేవకునకు నొసంగుదురు. దాత గ్రహీతం జేరి యిచ్చుట యుత్తమము. పిలిచి యీవి మధ్యమము. యాచకున కొసఁగుట యధమము. సేవకున కీగి నిష్ఫలము. కలియుగంబున నధర్మముచే ధర్మమును, అనృతముచే సత్యమును, చోరులచే భూపతులును, స్త్రీలచేఁ బురుషులును, చోరులచే భూవరులును జయింపఁబడిరి. అగ్నిహోత్రములును గురుపూజయు నశించుచున్నవి. అవివాహిత లపత్యములఁ గనుచున్నారు. కృతంబునం బ్రాణమ్ములస్థులను, త్రేతన్మాంసంబును ద్వాపరమున రుధిరమ్మును, గలియుగంబున నన్నాదికంబును నాశ్రయించి యుండును, ఆయా యుగమ్ముల మాఱు చుండెడి ధర్మమ్ములం గాలవశత ననుష్ఠించు నప్పటప్పటి ద్విజులును నింద్యులుగారు. శేషమగు నయ్యయ్యి యుగమ్ముల సామర్థ్య మన్యమునులచే విధినిషేధములతో సవిశేషముగ విధింపఁ బడ్డది. వృద్ధపరాశరమన్వాదిప్రోక్త మగు ప్రాయశ్చిత్తము విద్వాంసులచే వివరింపఁ బడుచున్నది. మునిశ్రేష్ఠులారా! నే నిప్పుడె యీ సర్వము చతుర్వర్ణసదాచారజనితధర్మముం దలంచి చెప్పెద నాలింపుఁడు. పరాశరగ్రంథమును బఠించిన నిష్టప్రాప్తికిని ననిష్టనివారణమునకుఁ గారణ మగు సుకృతము గలుగును. అర్థ మెఱింగినఁ దాము ధర్మమున నాచరించుటయుఁ బరుల కుపదేశించి యాచరింపించుటయు నను పుణ్యము నబ్బును. చతుర్వర్ణములకు సదాచారము (దయావినయాదులతోఁ గూడిన చరితవిశేషము) శ్రౌతస్మార్తధర్మములం బ్రోచును. తాదృశాచారహీనులు క్రోధనులు నిర్దయులుగ నుండుటం బట్టి వారికి ధర్మము ప్రవృత్తి మయ్యు విముఖ మగు. బ్రాహ్మణుఁ డాఱు కర్మముల శ్రద్ధతో నాచరించుచు నిత్యము దేవతల నతిథులం బూజించుచు హోమావశిష్టము భుజించు చుండిన

నశింపఁడు. స్నానసహిత సంధ్యోపాసనంబును, గాయత్రీజపంబును హోమంబును, దేవతార్చనంబును, వైశ్వదేవము, నతిథిసత్కారము, ననెడి నిత్యము లగు నాఱు కర్మములు ననుదినమ్మును గర్తవ్యమ్ములు. వైశ్వదేవాంతమున వచ్చినవాఁ డతిథి. అట్టివాని మిత్రుఁడైన నమిత్రుఁడైన, నజ్ఞుఁడైనం బ్రాజ్ఞుఁడైనం బూజించిన, స్వర్గము లభించును. పగలు వైశ్వదేవాంతమున సాయంకాలమున నెప్పుడైన గ్రామాంతరమునుండి దూరగమనంబున నాఁకొనియు డస్సియు వచ్చినవాఁ డతిథియని యెఱుఁగునది. పూర్వదినమున వచ్చినవాఁ డతిథి గాఁడు. ఎవ్వఁ డన్యగ్రామమునుండి భోజనాపేక్ష గలిగి వచ్చును వాఁడనిత్యముగ వచ్చుట నతిథిగఁ జేర్చికొనఁదగు. ఏకగ్రామవాసులు తిథివిశేషమ్ములద్రవ్యలాభ మపేక్షించి నిత్యము వత్తురు. కాన వారి నెన్నఁడు నతిథులుగ నవలంబింపఁజనదు. గృహస్థుఁడు తనయిలు సేరిన యతిథిని మేలురాక యడిగి, కాలు సేతులు గడిగికొన నుదక మొసఁగి పీఠంబునం గూర్చుండ నియమించి, సాదరంబుగ నన్నపానమ్ము లమర్చి, ప్రేమతో నెది యేని యడిగి, యతఁ డడిగినదానికి మక్కువతో నుత్తరముఁ జెప్పి, పయన మయినఁ గొంతదవ్వు సాగనంపి, సంతసింపఁజేయవలయును. అతిథి, నేనితని గృహమున భుజింపఁగల నను నాస నాశ మొంది, యెవని గృహమువలన మఱలునో, వాని యన్నము దేవతలు పదియేనేఁడులదాఁక నారగింపరు. అతిథి యాశ భగ్న మొనరించినవాఁడు, వేయి కావళ్ళ సమిధలును, నూఱు కడవల నేయియు వేల్చినను ఫలము నందఁడు. సుక్షేత్రమున విత్తిన బీజము తద్దయు ఫల మిచ్చును. నశింపదు. అట్లె సత్పాత్రమునం దర్పింపఁబడిన యన్నము బహుపుణ్యద మగును. వ్యర్థము గాదు. సత్కరించు గృహి, యతిథిని, గోత్రము, ఆచారము, శాఖ, శాస్త్రము, దేశము, నామము నడుగక, మనంబున దేవుఁడుగ భావిం

పవలెను. అతిథి సర్వదేవస్వరూపుఁడు గద. సువ్రతుఁడగు యతియు, వేదాధ్యయననిరతుఁడగు బ్రహ్మచారియు, నతిథియు, మువ్వురు నను దినము పూజింపఁదగుదురు. వైశ్వదేవము చేయకమున్న, యతి బ్రహ్మచారులు వచ్చిన, వైశ్వదేవమునకు వలయు నన్నమును భాగించి, భిక్ష యిచ్చియై, వారిఁ బంపవలయును. పేదసంసారి, పెక్కండ్రు సన్న్యాసులు, బ్రహ్మచారులు వచ్చిన, ముగ్గురకైన యథాశక్తి తోఁచినట్లయిన సత్కరింపవలెను. కలిగియున్న లేదనకుండఁ బెట్టఁజనును. సన్న్యాసికిహస్తోదక మిచ్చి భిక్ష పెట్టి మఱియు హస్తమున నుదక మొసఁగవలెను. ఆభిక్షాన్నము మేరుపర్వతముతో సమానము. ఆ యుదకము సముద్రముం బోలును. గొడుగును గుఱ్ఱంబును గల రాజు అతిథిగ వచ్చిన సందేహింపక దేవతగ భావించి పూజింపవలెను. దాన నేనుఁగు నెక్కుటయు నమృతపానము మొదలగు సమృద్ధియుఁ గల యింద్రరాజ్యముం బొందును. అధము లగు నేబ్రాహ్మణులు వైశ్వదేవము సేయక భుజించుచున్నారో వారు నిరర్థకులై యపవిత్ర మగు నరకమునం బడుదురు. వైశ్వదేవములేనివారును, అతిథిసత్కారము చేయనివారును, నరకముల ననుభవించి కాకులై పుట్టుదురు. పాపి, చండాలుఁడు, బ్రహ్మహత్య చేసినవాఁడు, తల్లిదండ్రుల వధించినవాఁడు వీరిలో నెవఁడైన వైశ్వదేవాంతమున నతిథిగ వచ్చి పూజనొందిన స్వర్గము గలిగించును. తలకు బట్టఁ జుట్టుకొనిగాని, యెడమకాలిపై చేయి యుంచుకొనిగాని, దక్షిణదిక్కున కెదురుగఁ గూర్చుండిగాని, నిలుచుండిగాని, భోజనము చేసిన నది రాక్షసులకుఁ బెట్టిన యన్న మగును. ఏ గ్రామంబున వ్రతమును, వేదముఁ జదువుటయు లేక బ్రహ్మచారులు భిక్ష మెత్తుదురో రాజాయూరివారిని దండింపవలెను. వారు దొంగలను బోలినవారికన్నముఁ బెట్టినవారుగద! క్షత్రియుండు ప్రజల కనురాగము కలిగిం

చుచు నాయుధము చేతం బట్టి శత్రుసైన్యములం గెలిచి క్రూరజంతువుల వధించి న్యాయంబునఁ బుడమిం బాలించునది. పూలదండలు గ్రుచ్చి యమ్మెడువాఁడు ఆరామంబునఁ బూవులు మాత్రము కోసికొనునట్లు రాజు ప్రజల లాభమునఁ గొంత యంశముం గొనవలెనుగాని బొగ్గులుచేయువాఁడు చెట్లుల మొదళ్ళు నఱికినట్లు మూలముం గొనఁ జనదు. కోమటి వడ్డిబేరమును, రత్నములవ్యవహారమును, పశువుల మేపుకొనుటయు, వ్యవసాయమును, వర్తకము ననెడు వృత్తుల జీవనముకొఱ కవలంబింపవలయును శూద్రునకు బ్రాహ్మణుల సేవించుట పరమధర్మము. వాఁడు విప్రులయందు భక్తిలేక యేమి చేసిన నిష్ఫలమగును. శూద్రుఁడు ఉప్పు, తేనె, నూనె, పెరుఁగు, మజ్జిగ, నేయి, పాలు, ఈవస్తువులను జీవనముకొఱ కందఱును నమ్ముకొనవచ్చును. దోషం బొందఁడు. శూద్రుఁడు జరుగకున్నను మద్యములను, మాంసములను అమ్మినను, తినఁగూడని గోమాంసాదులను దిన్నను, బ్రాహ్మణస్త్రీలు మొదలైనవారిం గూడినను తత్క్షణము పాపి యగును. కపిలగోవు పాలు త్రావినను, బ్రాహ్మణస్త్రీలం గూడినను, వేదము నర్థము విమర్శించినను శూద్రుఁడు తత్క్షణము పాపి యగు.

# శ్రీ పరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ఆచారకాండను.

### ద్వితీయాధ్యాయము.

అనంతరము కలియుగమునందు గృహస్థునకు శాస్త్రీయమైన కృషి, నాలుగువర్ణములలోను గృహస్థుఁడగుటవలనఁ గలిగిన సామాన్య కర్మము. దీనిపూర్వము పరాశరుఁడు చెప్పినట్లు తేటగం దెలిపెదను. యజనము మొదలగునాఱు కర్మలతోఁగూడిన బ్రాహ్మణుఁడు కృషి యును జేయవలెను. ఆఁకలిగొన్నది, దప్పిం జెందినది, అలసినది, కుంటిది, తెవులుగొన్నది, మగతనములేనిది, యిట్టియెద్దులం గట్టి విప్రుఁ డుదున్న రాదు. దృఢములగు నవయవములుగలవియు, తెవులులేనివియు, మేసిత్రావి తనిసినవియు, బలిసిఱంకెలువేయునవియు, మగతనముకలవియునైన యెద్దులం గట్టి రెండుజాములుదున్ని పిమ్మట స్నానముచేయింపవలయును. బ్రాహ్మణుండీదోషముపోవుటకై శక్తికొలఁది జపము, దేవపూజ, హోమము, వేదపారాయణము వీనిలో నొకటిచేసి కలిమికొలఁది నొకరిద్దఱు ముగ్వురు నలుగురు స్నాతకులకు భోజనముపెట్టవలెను. (సంతానముకై పెండ్లిచేసికొన ద్రవ్యముకోరువాఁడు, సర్వధనము దక్షిణ యిచ్చియజ్ఞముసేసి దరిద్రుఁడైసామ్ముపేక్షించువాఁడు, తెరువరి, యజ్ఞము సేయయాచించువాఁడు, గురువును దల్లిదండ్రులను బోషింపధనయాచించువాఁడు, వేదముచదువనెఱవేర్పఁగొనఁగోరువాఁడు, రోగి వీరుతొమ్మండ్రుస్నాతకులనఁబడుదురు.) తానుదున్నిన పొలమునబండినవియు, నితరులచే దున్నింపఁబడిన పొలమునఁ దానార్జించుకొన్నవియునైన ధాన్య

ములచేతను స్మార్తములైన పంచమహాయజ్ఞములను, శ్రౌతములైన యగ్నిష్టోమాదిక్రతువులను జేసి యాగము చేయఁగోరినవారికై ధాన్యమిచ్చి క్రతువులఁ జేయింపఁజనును. ఒకసంవత్సరము చేఁపలవేఁటాడువాఁ డెంతపాపము నొందునో యినుపకఱ్ఱు వేసిననాఁగటితో దున్నిన నొక్కరోజున నంతపాపముం జెందును. వల పన్ని మృగంబులం బట్టువాఁడు, చేఁపలవేఁటాడువాఁడు, వ్యాధుఁడు (మృగవధమే జీవికగలవాఁడు) పిట్టలం జంపువాఁడు, కృషిచేసి రాశియొద్దకు వచ్చినవారికిఁ బెట్టనివాఁడును సమాన మైనపాపముం బొందుదురు. వ్యవసాయము చేయువాఁడు చెట్లుఁగొట్టుటవలనను, నేల పగులఁగొట్టుటవలనను, జీవములను బురువులను జంపుటవలనను గలిగినపాపముల నన్నిటిని గళ్ళమున ధాన్యము ధర్మముచేయుటవలనఁ బోఁగొట్టుకొనును. బ్రాహ్మణులకుఁ గళ్ళమున ధాన్యము పెట్టనివానిని దొంగ యనియును, నతిపాపియనియును, బ్రహ్మహత్య చేయువాఁడనియును జెప్పవలెను. కృషిచేయువాఁడు రాజున కాఱవభాగమును, దేవతల కిరువదియొకటవభాగమును, బ్రాహ్మణులకు ముప్పదియవభాగమును, నిచ్చుటచే దోషముం దొలఁగించుకొనును. క్షత్రియుఁడును గృషిచేసికొని దేవతలను బ్రాహ్మణులను బూజింపవలయును. అట్లు గోమటియును, గాఁపును వ్యవసాయము, వర్తకము, శిల్పముఁ జేయఁదగుదురు. శూద్రులు విశేషలాభముం గలిగించుకృష్యాదులయం దాసక్తి గలిగి బ్రాహ్మణుల సేవ మానిన నల్పాయుష్యము గలవారై నరకముం బొందుదురు. సందేహము లేదు. ఇది నాలుగువర్ణములవారికిని శాశ్వత మైనధర్మము.

# శ్రీపరాశరస్మృతి.

## ఆంధ్రము.

### ఆచారకాండము.

### తృతీయాధ్యాయము.

అశుద్ధి కలుగును గానం బుట్టువునందును, జావునందును శుద్ధిని జెప్పఁగలము. మయిలవచ్చిన బ్రాహ్మణులు మూఁడుదినములచేతను, రాజులు పండ్రెండుదినములచేతను, గోమట్లు పదియేనుదినములచేతను, గాఁపులు నెలదినములచేతను శుద్ధినిఁ జెందుదు రని పరాశరుండు పలికెను. బ్రాహ్మణులకు సంధ్యావందనాదికము ప్రసక్తించిన తత్కాలమున శరీరశుద్ధియును గలుగును. పురుడునందు బ్రాహ్మణులకు శరీరస్పర్శము నిందితముగాదు. పురుడు వచ్చిన బ్రాహ్మణులు పదినములచేతను, రాజులు పండ్రెండు దినములచేతను, గోమట్లు పదియేను దినములచేతను, శూద్రులు నెలతోను శుద్ధులగుదురు. మయిల వచ్చిన నగ్నిహోత్రంబులును వేదంబులును గలబ్రాహ్మణుఁ డొక్కదినముతో శుద్ధుఁడగును. ఒకవేదము గలవాఁడు మూఁడుదినములతో శుద్ధుఁడగును. అగ్ని, వేదము రెండును లేనివాఁడు పదిదినములతో శుద్ధుఁడగును. గర్భాధానము మొదలగుకర్మలు లేక సంధ్యయు నౌపాసనంబు నాచరింపని (నామధారకుఁడు) బ్రాహ్మణుఁ డనుపేరుమాత్రము పొందినవాఁడు నగువిప్రుఁడు పదిదినము లాశౌచముగలవాఁ డగును. ఉత్తమవర్ణపురుషులవలన హీనవర్ణస్త్రీలయందుఁ బుట్టినవారు పితృసంబంధు లైనజననమరణములందుఁ బితృవర్ణమునకు విధింపఁబడిన యాశౌచమునే పొందుదురు. భిన్నజాతీయసంతతివిషయ మైనయాశౌ

చము మూఁడుతరములదనుక నె కలుగును. సజాతీయుఁ డైదవవాఁ డై న, నాఱవవాఁ డైన నేడవవాఁ డైనఁ బిండమువలన విడివడును. కూటస్థుఁడు మొదలుగ నాల్గవపురుషునియందు పదిరాత్రిలతోను, అయిదవవానియం దాఱురాత్రిలతోను, ఆఱవవానియందు నాలుగురాత్రిలతోను, ఏడవవానియందు మూఁడురాత్రిలతోను శుద్ధి గలుగును. బుద్ధిపూర్వకముగఁ గొండచఱులం బడియుఁ, జిచ్చునజికియుఁ జచ్చినను, అసపిండుఁడు దేశాంతరమున మృతినొందినను, నామకరణము కానిబాలుఁడును, సన్న్యాసియుఁ జచ్చినను, దత్క్షణము శుద్ధి విధింపఁబడుచున్నది. ఒకసపిండుఁడు దేశాంతరమున మృతినొందినట్లు వినవచ్చిన మూఁడురాత్రిలు గాని రాత్రియుఁ బగలుఁ గాని యాశౌచము లేదు. తత్క్షణము స్నానంబున శుద్ధుఁడగును. బాలుకు పన్నులు రాకపూర్వము చచ్చినను, గర్భపాతము గలిగినను, వారికి దహనము, నాశౌచము, నుదకము నిచ్చుటయు లేవు. గర్భమునకు స్రావము గాని పాతము గాని కలిగిన నాగర్భ మెన్నినెలలు నిలిచెనో యన్నిదినములు తల్లికిఁ బురుడు కలుగును. నాలుగునెలలు వెడలునదనుక గర్భముపోవుట స్రావము. అయిదవ యాఱవ నెలలయందు గర్భముపోవుట పాతము. ఏడవమాసము మొదలు గర్భము వెడలుట ప్రసవ మగును. ప్రసవమునఁ దల్లికిఁ బదిరాత్రు లాశౌచము కలుగును. బాలుఁడు పన్నులు వచ్చినవాఁ డైన రానివాఁ డైనఁ జూడాకర్మము చేసినపిదప మృతినొందిన దహనము చేసినట్టయిన సపిండులకు మూఁడురాత్రు లాశౌచము కలుగును. పన్నులు వచ్చుటకుఁ బూర్వము బాలుఁడు మృతుఁ డైన జ్ఞాతులకుఁ దత్క్షణముశుద్ధి. అదిమొదలు చూడాకర్మము చేయకపూర్వము చనిపోయిన జ్ఞాతుల కొకపగలును రాత్రియు నాశౌచము. చూడాకర్మ మైనతరువాత నుపనయనమునకుఁ బూర్వము మృతినొందిన మూఁ

దురాత్రులతో శుద్ధి. ఉపనయన మైనపిదపఁ బదిరాత్రులు మయిల యగును. బ్రహ్మచారికిని, ఎవరింటనగ్ని వేల్వఁబడునో వారికిని నాశౌచముగలవారితో సంపర్కము లేకున్న వారికిని మయిలయు లేదు. బ్రాహ్మణుఁడు పుట్టువునందును, చావునందును సంపర్కమువలన దూషింపఁబడును. సంపర్కము మానుకొన్నవానికిఁ బురుడును మయిలయు లేదు. శిల్పులు, (చిత్రములవ్రాఁత మొదలైనవి చేయువారు) వంటలు చేయువారు, వైద్యులు, దాసులు, (స్త్రీలు, పురుషులును) మంగలవాండ్రు, రాజులు, వేదము చదువుకొనుచున్నవారు తత్క్షణము శుద్ధిగలవారు. నియమము గలవాఁడును, యజ్ఞముచేఁ బవిత్రుఁడును, అగ్నిహోత్రము సంపాదించుకొన్నవాఁడును, రాజును, రాజెవనికాశౌచము లేకయుండఁ గోరునో వారు నాశౌచము లేనివారు. యుద్ధముచేయ నుద్యుక్తుఁ డైనవాఁడును, అన్నాదిదానము చేయ మొదలుపెట్టినవాఁడును ఆపదను బొందినవాఁడును, పైతృకమున భోక్తగఁ బిలువఁబడినవాఁడును, బదిరాత్రులాశౌచము పట్టినవారివలెఁ దత్క్షణము శుద్ధులగుదురని ఋషులు విధించిరి. గృహస్థుఁడు పుట్టువునందు పురుటాలిని స్పృశింపకున్న స్నానముచే శుద్ధుఁడగును. ఆ స్త్రీ పదిదినములకు శుద్ధురాలగును. సపిండుల కందఱకుఁ బురిటియందస్పృశ్యత లేదు. తండ్రికి స్నానమున శుద్ధి కలుగును. తల్లికిఁ బదిదినములకు శుద్ధి యగును. వేదము సాంగముగఁ జదివిన బ్రాహ్మణుఁ డైనఁ బ్రసవ మైన భార్యతో సంసర్గము చేసిన నతనికి సూతకము కలుగును. సంపర్కమువలన స్పృశింపఁదగమి సంభవించునుగాని బ్రాహ్మణునియందు మఱియొక దోషము లేదు. కావున నన్ని యత్నములచేతను విద్వాంసుఁడు సంపర్కము విడువఁ జనును. పెండ్లి, దేవోత్సవము, యజ్ఞము జరుగుచుండునడుమ పురుడుగాని మయిలగాని వచ్చినఁ బూర్వము వినియోగింపఁ

దలంపఁబడ్డ పదార్థము దేవతలకు బ్రాహ్మణులకు నిచ్చిన దోషము లేదు. పదిదినము లాచరింప వలసిన యాశౌచము నడుమ పురు డైన మైల యైన వచ్చిన మొదటి యాశౌచము పదిరాత్రులు గడచుదనుక నె యశుద్ధి గాని యితరాశౌచము లేదు. బ్రాహ్మణుల ప్రాణములు సంరక్షింప యత్నించి చచ్చినవారికిని, జెఱపెట్టఁ బడిన స్త్రీలను, బట్టఁ బడిన యావులను విడిపింపఁ బోయి చచ్చినవారికిని, యుద్ధమున మరణము నొందినవారికిని నొకరాత్రి యాశౌచము. యోగాభ్యాసంబున నీశ్వరు నుపాసనము సేసిన సన్యాసియు, యుద్ధమున నెదురై మృతి నొంనవాఁడును నీ యిద్దఱు సూర్యుని మండలము భేదించి బ్రహ్మలోకముం బొందుదురు. శూరుఁడు శత్రువులచే నావరింపఁబడి భయము దెలుపు పలుకు లాడకుండి చంపఁబడిన నంతములేని పుణ్యలోకములం బొందును. ఏ వీరుఁడు శత్రువు లాక్రమింప జడిసి చెదరి పాఱి పోవు సైన్యముల రక్షింప వచ్చునో వాఁ డశ్వమేధము చేసిన పుణ్యము నొందును. ఎవ్వని శరీరము బాణములు, గదలు, దుడ్లు మొదలగు నాయుధములచే నఱకులు దెబ్బలం జెందినదో వాని నప్సరస్త్రీలు వరించి యానందము నొందింతురు. యుద్ధమందుఁ జంపఁ బడిన శూరుం గూర్చి దేవతాస్త్రీలు వేలకొలఁది "నామగఁడు నామగఁడు" అని త్వరతోఁ బరుగెత్తికొని వత్తురు. కోరిక లేని వా రైన, స్వర్గము కోరిన వా రైన యజ్ఞములు చేసియుఁ, దపము లొనర్చియు నేపుణ్యలోకము నేవిధమునఁ జెందుచున్నారో యాలోకము నట్లు యుద్ధమునందుఁ బ్రాణములు విడిచిన వీరులును క్షణముననే పొందుదురు. గెలిచిన రాజ్యలక్ష్మి గలుగును. చచ్చిన నచ్చరలతో సంభోగము లభించును. కావున యుద్ధమున మరణము నొందుటకు క్షణమున నశించుస్వభావముగల యీ దేహము మీఁది చింత యేల? నీతిశాస్త్రమున విధింపఁ బడిన యుద్ధమున ము

లికి నాటిన నొసటి నుండి జాఱిన రక్తము నోటఁ బడిన నది యజ్ఞమునందు సోమపానమునవలె స్వర్గము నిచ్చును. బ్రాహ్మణులు దిక్కుమాలిన బ్రాహ్మణుని శవము మోచుచు నడచిన నడుగడుగున యజ్ఞఫలముఁ బొందుదురు. ఈ మంచిపని చేసినవారికిఁ గీడుగాని, పాపముగాని లేదు. వారు స్నానము చేసిన తక్షణముననే శుద్ధి నొందుదురు. జ్ఞాతులు చుట్టములును లేని బ్రాహ్మణుని శవము మోచి దహనము చేసినవారు ప్రాణాయామంబున శుద్ధు లగుదురు. చుట్టము నైనఁ జుట్టము కాని వాని నైనఁ జనిపోయినవానిని దీసికొని పోవునప్పుడు కూడ వెడలినవాఁ డాబట్టలతో స్నానముచేసి యగ్నిని స్పృశించి ఘృతప్రాశనము చేసి శుద్ధి నొందును. బ్రాహ్మణుఁ డజ్ఞానంబున క్షత్రియశవముతోఁ గూడ వెడలిన నొకదిన మాశౌచము పట్టి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధిఁ డగును. వైశ్యశవముతోఁ జనిన రెండురాత్రు లాశౌచము పట్టి యాఱు ప్రాణాయామము లాచరించిన శుద్ధి నొందును. శూద్రశవముతోఁ గూడ జనిన మూఁడురాత్రు లాశౌచము పట్టి సముద్రసంగమముగల నదియందు స్నానము చేసి నూఱు ప్రాణాయామంబు లాచరించి నేయి ప్రాశన చేసిన శుద్ధుఁ డగును. శూద్రులు మృతుల కుదక మిచ్చి యాశౌచము పరిహరించుకొనినప్పుడు వారిని బ్రాహ్మణులు చేరి చూడ వలయు నను నది శాశ్వతమైన ధర్మము.

తృతీయాధ్యాయము సంపూర్ణము.

# శ్రీ పరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### చతుర్థాధ్యాయము.

స్త్రీ యైనఁ బురుషుఁ డైన మానభంగమువలనఁ గాని, యతిక్రోధావేశమువలనఁ గాని, యతిస్నేహమువలనఁ గాని, యతిభయమువలనఁ గాని యురిపెట్టుకొని చచ్చిన వారు దుర్గంధరక్తముతో నిండిన యంధతమ మను పేరుగల నరకమున మునిఁగి యరువదివేలేండ్లుందురు. వీరికి ఆశౌచముపట్టుట, యుదక మిచ్చుట, దహనము, కన్నీరు విడుచుట మొదలుగల పనులు చేయరాదు. వీని మోచువారు, దహనము చేయువారు, ఉరిత్రాటిని గోసెడివారును దప్తకృచ్ఛ్రముఁ జేసిన శుద్ధులగుదు రనిచతుర్ముఖుండు చెప్పెను. (మూఁడుదినములు వేఁడినీరును మూఁడు దినములు వేఁడిపాలును, మూఁడుదినములు వేఁడినేయియును ద్రావి మూఁడుదినము లుపవసించుట తప్తకృచ్ఛ్రము.) గోవులచేతను బ్రాహ్మణునిచేతను జంపఁ బడిన వారిని నురిపెట్టి చంపఁ బడినవానిని స్పృశించువారు, మోయువారు, దహనము సేయువారు, కూడఁ జనువారు, నురిత్రాడు గోయు వారలును దప్తకృచ్ఛ్రము చేసి బ్రాహ్మణుల కన్నము పెట్టి వృషభముతోఁ గూడిన యావును దానము చేసిన శుద్ధు లగుదురు. మనుష్యుఁడు పతితులు మొదలగు వారితోడఁ బ్రామాదికముగఁ బ్రయాణముచేయుట, కూర్చుండుట, శయనించుట మొదలగు సంపర్కము, ఐదు, పది, పండ్రెండు

దినములు, నెల, అరనెల, రెండునెలలు, అరసంవత్సరము, కొంచెముతక్కు వసంవత్సరము చేసిన క్రిందఁ జెప్పఁగల ప్రాయశ్చిత్తము లాచరింపవలయును. సంవత్సరముకంటె నెక్కువకాలము సంపర్కము చేసినపతితునితో సమానుఁడే. మొదటిపక్షమున త్రిరాత్రికృచ్ఛ్రము (మూఁడు దినములు భుజింపకుండుట) చేయవలెను. రెండవపక్షమున ప్రాజాపత్యము (మూఁడు దినము లుదయంబున మూఁడు దినము లస్తమయంబున భుజించి మూఁడు దినము లడుగక దొరకిన యన్నముఁ దిని మూఁడు దినము లుపవసించుట) జరుపవలయును. మూఁడవపక్షమున సాంతపనకృచ్ఛ్రము (గోవుయొక్కమూత్రము, గోమయము, పాలు, పెరుఁగు, నేయి, దర్భజలము వీని నాలురోజులు భుజించి సప్తమదినమున నుపవసించుట) చేయఁదగును. నాల్గవపక్షమునఁ బది దినము లుపవాసము చేయవలెను. ఐదవపక్షమున పరాకకృచ్ఛ్రము (మనోనియమముగలిగి యితరచింతలేక పన్డెండు దినము లుపవసించుట) చేయనగును. ఆఱవపక్షమున చాంద్రాయణము (దీనిలక్షణము గ్రంథకర్త ముందుఁజెప్పఁగలఁడు) చేయునది. సప్తమపక్షమున రెండు చాంద్రాయణము లాచరింపవలయును. ఎనిమిదవపక్షమున శుద్ధికొఱకు నాఱుమాసములకాలము వ్యాపించు ప్రాజాపత్యకృచ్ఛ్రములు పదునైదాచరింపవలెను. ఏ స్త్రీ ఋతుస్నానము చేసి భర్తచేఁ బిలువఁబడి రాదో యాస్త్రీ మృతి నొంది నరక మనుభవించి పెక్కుజన్మంబుల విధవయగును. ఏ పురుషుఁడు రోగిగాక సమీపమున నుండి ఋతుస్నానము చేసిన భార్యతో సంగమింపఁడో వాఁడు భయంకర మగు శిశుహత్య యను పాపమున మునుంగును. ఈ యర్థమున సంశయము లేదు. పేదవాఁ డని, రోగియని, తెలివిలేనివాఁ డని భర్త ననాదరించిన స్త్రీ మృతి నొంది కుక్కయుఁ బందియు నై మఱిమఱియుం బుట్టును. ఏ స్త్రీ

పతి బ్రదికియుండఁగా నతని శుశ్రూష యుపేక్షించి నోములు నుపవాసములుచేయునో యా స్త్రీ భర్త యాయువును హరించును. నరకమును బొందును. భర్త యనుమతిని బొందక యే స్త్రీ యైన వ్రతము చేసిన నదియంతయు రాక్షసులం జెందు నని మన్వు... స్త్రీ యైన చుట్టములకు జ్ఞాతులకు విషముపెట్టుట మొదలైన చెడుపనులు చేయునో గర్భపాతముఁ జేసికొనునో యట్టిదానితో సంభాషింపరాదు. బ్రహ్మహత్యవలనఁ గలుగు పాపమునకు రెండంతలు పాపము గర్భపాతము చేసికొనుటవలనఁ గలుగును. కావున నా పాపమునకుఁ బ్రాయశ్చిత్తము లేదు. దానిని విడుచుట విహితము. ఎవ్వఁడు, « అగ్నిచేతను, అగ్నిహోత్రాదికర్మలచేతను నీ లోకమున ఫలములేదు ; పరలోకమున ఫలమున్నదో లేదో యెవఁ డెఱుఁగును? " అని వేదోక్తధర్మమువలనవిముఖుండై యాచరింపఁడో వాఁడు కర్మచేఁ జండాలుండగును. జలప్రవాహమువలనఁ గాని, పెనుగాలివలనఁ గాని కొట్టుకొని వచ్చినవిత్తనమెవనిక్షేత్రమున మొలచునో యాక్షేత్రస్వామి యాబీజముఫలము నందును. బీజస్వామికి భాగములేదు. అట్లే పరస్త్రీయందుఁ గనఁబడిన కుండగోళకులు క్షేత్రపతియొక్క పుత్త్రులే యగుచున్నారు. వారిలో క్షేత్రవంతుఁడు బ్రతికియుండ జారునివలనం బుట్టినకొడుకు కుండుఁడు, క్షేత్రి చనిపోయినపిదప జారునివలనఁ బుట్టినవాఁడు గోళకుఁడు. పెండ్లియాడినభార్యయందుఁ దాను గన్నకొడుకు ఔరసుఁ డనఁబడును. మృతుఁడు, నపుంసకుఁడు, రోగి వీనిలో నేవానియొక్కయైన స్వశాస్త్రముచే నియమింపఁబడిన భార్యయందు నితరునివలనఁ బుట్టినకొడుకు క్షేత్రజుఁ డని చెప్పఁబడును. తల్లియైనఁ దండ్రియైన నిచ్చినవాఁడు దత్తుడు. తగువివేకము గలవాఁడు పుత్త్రుఁడుగఁ జేసికొనఁబడిన వాఁడు కృత్రిముఁ డగును. అన్న పెండ్లిచేసికొనకుండఁ బెండ్లాడినతమ్ముఁడు పరివే

త్త. అట్టియన్న పరివిత్తి. అట్టితమ్ముని వివాహముచేసికొనినస్త్రీ పరివేదిని. దాని నిచ్చుతండ్రి మొదలగువారు పెండ్లిచేయించువాఁడు ఈయైదుగురు నరకముం బొందుదురు. పరివిత్తియు, పరివేత్తయు రెండుకృచ్ఛ్రములు, కన్య యొకకృఛ్రము, ఇచ్చినవాఁడు కృఛ్రాతికృఛ్రము; (ఇరువదియొకదినములు పాలు త్రాగి యుండుట) యాజకుఁడు చాంద్రాయణము చేయవలయును. అన్న మఱుగుజ్జవాఁడు, మిక్కిలి పొట్టివాఁడు, నపుంసకుఁడు, నత్తినోటివాఁడు, మందుఁడు, పుట్టు గ్రుడ్డివాఁడు, చెవిటివాఁడు, మూఁగవాఁడు గాని యై పెండ్లిలేకున్నఁ దమ్ముఁడు పెండ్లాడిన దోషములేదు. పితృసోదరునికొడుకు, సవతితల్లికొడుకు, పెంచుకోఁబడినవాఁడు వీరు పెద్దవారై పెండ్లిలేకుండినను తమ్ముడు పెండ్లాడినను నగ్నులు సంపాదించినను దోషములేదు. జ్యేష్ఠభ్రాతయాధానములేకున్నఁ దమ్ముఁ డాధానము చేయరాదు. అన్న సమ్మతినొంది యగ్నుల సంపాదించుకొనఁజనునని శంఖుఁడు చెప్పెను. పతి దేశాంతరము వెడలి వార్తఁ దెలియకున్న, మృతినొందిన సన్యసించిన నపుంసకుఁడైనఁ బాపియైన నీయైదాపదలయందును స్త్రీలకు వేరొకపతి విధియింపఁబడుచున్నాఁడు. ఏస్త్రీ పెనిమిటి మృతినొందిన మఱల వివాహమాడక బ్రహ్మచర్యము చేయునో యాస్త్రీ మృతినొంది బ్రహ్మచారులవలె స్వర్గముఁ జెందుచున్నది. మనుష్యునియందు మూఁడుకోట్లు నేఁబదిలక్షలు లోమములుండును. పెనిమిటి చనిపోయిన సహగమనముచేసినస్త్రీ యన్ని వేలసంవత్సరములు స్వర్గమున నివసించును. పాములవాఁడు బలిమిని గలుఁగునుండి పామును పైకి లాగులాగున ననుగమన మొనర్చినస్త్రీ భర్తను పాపముక్తునిఁ జేసి వానితోఁ గూడ నానంద మొందును.

చతుర్థాధ్యాయము సంపూర్ణము.

# శ్రీపరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

## పంచమాధ్యాయము.

తోఁడేలు, కుక్క, నక్క మొదలగునవి కఱచిన బ్రాహ్మణుఁడు స్నానముచేసి వేదమాత యగుగాయత్రి జపింపవలయు. కుక్క కఱచినవాఁడు శక్తిమంతుఁడైన నాపుకొమ్ముతోఁ బూరించిననీట స్నానమును మహానదిసంగమించు స్థలమున స్నానము, సముద్రము చూచుట వీనిలో దేనిచేతనైన శుద్ధినొందును. వేదముచదివియైన వ్రతములు ముగించియైన స్నానముచేసినవాఁడు కుక్కకఱచిన బంగారముంచిననీట స్నానముచేసి నేయిఁద్రావిన శుద్ధుఁడగును. చాంద్రాయణము మొదలగువ్రతములు చేయువాఁడు కుక్క కఱచిన మూఁడురాత్రు లుపవాసముచేసి నాల్గవదినమున నేయియు దర్భనీరును ద్రావి పిమ్మట మిగిలినవ్రతము ముగింపవలయును. వ్రతముగలవాఁడైనఁ లేనివాఁడైనఁ గుక్కకఱచిన బ్రాహ్మణుఁడు విప్రుల మ్రొక్కి వారిచేఁ జూడఁబడుటచేతఁ బవిత్రుఁ డగును. కుక్క మూర్కొనినను, నాకినను, గోళ్ళం గోఁకినను, నాచోటు మృత్తిక గలసిన నీటితోఁ గడిగి నిప్పుతోఁ గాఁచిన శుద్ధిగలుగును. తోఁడేలుగాని, నక్కగాని కఱచినబ్రాహ్మణస్త్రీ రాత్రియుదయించిన గ్రహములను, నక్షత్రములను జూచినక్షణమున శుద్ధిఁజెందును. బహుళపక్షమునందైన

మేఘావరణమునఁ జంద్రుఁడు గానరాకుండిననునతఁడు చెందినదిక్కు-యినం జూడవలయును. బ్రాహ్మణుఁడు లేనిగ్రామంబునఁ గుక్కకఱచినబ్రాహ్మణుఁడు వృషభము ప్రదక్షిణముసేసి స్నానముచేయఁగానే పవిత్రుఁడగును. చండాలునిచేతనైన (శూద్రునివలన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినవాఁడు) శ్వపాకునిచేతనైన (సూతున కుగ్రియందుఁ బుట్టినవాఁడు) గోవులచేత విప్రులచేత నాయుధము మొదలైనవానిచేతనైనఁ జంపఁబడినట్టియుఁ దానేవిషముఁ ద్రావి చచ్చినట్టియు నాహితాగ్ని యగుబ్రాహ్మణుని సంనిహితజ్ఞాతి యమంత్రకముగ లౌకికాగ్ని చే దహనము చేయవలెను. శవమును దాఁకినను, మోచినను, దహనముచేసినను వారు బ్రాహ్మణుల సమ్మతినొంది శుద్ధికై ప్రాజాపత్యకృచ్ఛ్ర మాచరింపవలయును. కాల్పఁబడిన యామెముకలం గొని పాలతోఁ గడిగి శ్రౌతాగ్నిచేఁ గల్పమునందుఁ జెప్పఁబడిన మంత్రములతో మఱల దహనము చేయవలెను. ఆహితాగ్ని యగుద్విజుఁడు పరదేశము వెడలి విధివశమున మృతినొందును. అతనియగ్ని గృహమునం దుండును. ఋషిశ్రేష్ఠులారా! అట్టిసమయమున నగ్నిసంస్కారము సేయువిధము వినుఁడు. ఇఱ్ఱితోలు పఱిచి దానిమీఁద నేడువందల మోదుగాకుతొడిమలతోను, దర్భలతోను బురుషరూపముగఁ గట్టవలయు. తలను నలువదియును, గంఠమునఁ బదియును, బాహువుల నూఱును, వ్రేళ్ళం బదియును, మొలముందువైపున నూఱును, గడుపున నిన్నూఱును, వృషణంబుల నెనిమిదియు, శిశ్నంబున నైదును, దొడల నిరువదియొకటియును, మోఁకాళ్ళం బిక్కల నిన్నూఱును, గాలిబొట్టనవ్రేల నాఱును, మోదుగాకుతొడిమ లుంచవలయును. తదనంతరము యజ్ఞముపాత్రముల నుంచునది. శిశ్నంబున శమ్య యనుపాత్రమును నండంబుల నగ్నిమథించు దారువును, గుడిచేత జుహువును, నెడమచేత

నుపభృతమును, పీఁవునఁబోటిని రోఁకటిని, బ్రాముక్రన దృషత్తును, ముఖమున బియ్యము, నేయి, నువ్వులును, చెవిని బ్రోక్షణిని, కన్నుల నేతిస్థాలిని, చెవిని, కంటను, నోటను, ముక్కునను బంగారుతునుకలు నుంచవలయును. పుత్త్రుఁడైన, సోదరుఁడైన, మఱియొక చుట్టమైన దానియందు నగ్నిహోత్త్రమునకు వాడుకొనువస్తువుల మిగత లేకుం డనుంచి, యితఁడు స్వర్గముఁ జెందుఁగాత యని యొక నేతియాహుతి వేల్వవలయు. పిమ్మటఁ గల్పమునఁ జెప్పఁబడిన మంత్త్రములతో నేర్పున దహనము చేయవలయును. ఇట్లొనర్చిన నాయాహితాగ్ని బ్రహ్మలోకముం జెందును. యథాశాస్త్త్రముగ దహించినవారు సద్గతినొందుదురు. తెలిసినవార మనుకొని యశాస్త్త్రీయముగ సంస్కారముచేసిన వా రల్పాయుష్యము గలవారై యపవిత్త్ర మగునరకమునం బడుదురు.

పంచమాధ్యాయము సంపూర్ణము.

# శ్రీపరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### షష్ఠాధ్యాయము.

అనంతరము ప్రాణివధంబులయందుఁ బ్రాయశ్చిత్తములం జెప్పెదను. అవి వృద్ధపరాశరుఁడు పూర్వము చెప్పినవియు మనుస్మృతియందును వివరింపఁబడినవియే. క్రౌంచ, బెగ్గురు, హంస, జక్కువ, కోడి, జాలపాదము, శరభము వీనిని జంపినవాఁ డొకపగలు రాత్రియు నుపవాసముండిన శుద్ధుఁ డగును. బలాకను, దీతువును, జిలుకను, బావురమును, బామును, మొసలిని జంపినవాఁడు పగ లుపవసించిన శుద్ధుఁ డగును. వృకమును, గాకిని, గువ్వను, గోరవంకను, దిత్తిరిని జంపినవాఁడు రెండుసంధ్యలఁ బ్రాణాయామంబున శుద్ధి గాంచును. గద్ద, డేగ, శశాధము, గుడ్లగూబ, వీనిఁ జంపినవాఁడు పచ్చిదుంపలు, పండ్లు నొకదినమున భుజించి యింకొకదినము, నరదినము నుపవసింపవలయును. వల్గులి, టిట్టిభము, కోయిల, కాటుకపిట్ట, లావిక, రక్తపక్షము వీనిం జంపినవాఁడు రాత్రిభుజించినఁ బవిత్రుం డగును. నీటికాకి, చకోరము, పింగళ, ఖురరము, భారద్వాజము, మొదలైన వానిని జంపినవాఁడు శివపూజవలన శుద్ధుఁ డగును. భేరుండము, చాషము, భాసము, పారావతము, కపింజలము మొదలైనపక్షు లన్నిటిలో దేనినైనను వధించినఁ బగలు రాత్రియు నుపవాసము విధింపఁబడుచున్నది. ఎలుక, పిల్లి, పాము కొండచిలువ, దుండుభము వీనిలో దేనినైనఁ జంపినవాఁడు బ్రాహ్మణులకుఁ బులగము (నువ్వు పెసరపప్పులతో వండిన

యన్నము) పెట్టి యినుపదండము దక్షిణ యీయవలయును. నీటికోఁతి ఉడుము, తాఁబేలు, ఏఁదుబంది వీనిని జంపినవాఁడు వృంతాకఫలముల మాత్రము తిని యొకపగలు రాత్రియు నుండిన శుద్ధుఁడగును. తోఁడేలు, నక్క, ఎలుఁగు, చిఱుతపులి, కుక్క వీనిని జంపినవాఁడు మూఁడుదినము లుపవసించి బ్రాహ్మణుని కొఱకుఁ గుంచెఁడు నూవులు దానముచేయవలెను. ఏనుఁగు, గుఱ్ఱము, ఎనుము, దున్నపోతు, లొట్టియ వీనిని జంపినవానికి మూఁడువేళల స్నానముచేసి పగలు రాత్రియు నుపవాసముచేతను శుద్ధికలుగును. లేడి, కోఁతి, సింగము, చిత్రము, పులి వీనిని జంపినవాఁడు మూఁడుదినము లుపవాసముండి బ్రాహ్మణులకు సంతర్పణ మొనర్చిన శుద్ధిఁ జెందును. మృగము, గోహిత్తు, పంది మేక, పొట్టేలు, వీనిని జంపినవాఁ డొకపగలు రాత్రియు నుపోషణ మొనరించి దున్నక పండిన (నీవార) ధాన్యము సంబంధిదైన యన్నము తినవలెను. ఇట్లు నాలుగుకాళ్ళజంతువుల నన్నిటిని, అడవిమృగములను జంపినవాఁ డొకపగలు రాత్రియు భుజింపకుండి జాతవేదస మను మంత్రము జపింపవలయును. చిత్రములు వ్రాయువాఁడు మొదలగు శిల్పులు, వంటవాండ్రు, కాపులు, ఆఁడువారు వీరినిఁ జంపినవారు రెండు ప్రాజాపత్యము లాచరించి పదియావుల నొకయాఁబోతును దానము చేసిన శుద్ధు లగుదురు. నేరములేని కోమటిని, రాజునైనఁ జంపినవాఁడు రెండతికృఛ్రము లాచరించి యిరువదియావుల దానము సేయవలయును. శూద్రకృత్యములం దగిలినకోమటిని, మహాపాతకము లాచరించిన ద్విజుని జంపినవాఁడు చాంద్రాయణ మొనర్చి ముప్పదియావుల దానముచేయవలయును. ఏబ్రాహ్మణుఁడైనఁ జండాలునిఁ జంపినఁ బ్రాజాపత్యకృఛ్రముఁ జేసి రెండావుల దానము సేయవలయును. రాజు, కోమటి, శూద్రుఁడు వీరుగాని మఱియొకరుగాని చండాలునిఁ జంపిన

కృఛ్రము సగముచేసిన శుద్ధుఁ డగును. దొంగతనము చేసిన చండా
లునినైన, శ్వపాకునినైనఁ జంపిన బ్రాహ్మణుఁడు పగలు రాత్రియు
నుపవసించి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధిఁ జెందును. బ్రాహ్మణుఁ
డు శ్వపాకచండాలులతో సంభాషించిన వేదము చదువుకొన్న బ్రా
హ్మణులతో సంభాషణమువలన నైన నొకమాఱు గాయత్రి జపించు
టవలన నైన శుద్ధుఁ డగును. చండాలునితో నేకశయ్యఁ బరుండిన
మూఁడుదినము లుపవసింపవలయును. చండాలునితో నొకత్రోవ
నడచిన గాయత్రిఁ దలంచినఁ బవిత్రుఁ డగును. చండాలునిఁ జూచి
న నాక్షణముననె సూర్యునిఁ జూచునది. మాలవానిఁ దాఁకిన నాబట్ట
లతో స్నానము చేయవలయును. మాలవాఁడు త్రవ్వించిన బావుల
నీటి నెఱుఁగక త్రావిన బ్రాహ్మణుఁ డొకపగలు భుజింపకుండుటవలన
శుద్ధుఁ డగును. ఎఱిఁగి త్రాగిన నొకపగలు రాత్రియు నుపవాసము
వలన శుద్ధుఁ డగును. మాలవాండ్రు కుండలు ముంచిన నూతినీరు
త్రావినవాఁడు మూఁడు దినములు గోమూత్రమును, యవలపిండియు
భుజించుటచే శుద్ధుఁ డగును. మాలవాని కుండయందున్న యుదకము
నెఱుంగక త్రావి, యప్పుడే తెలిసి వమనముచేసికొన్న ప్రాజాపత్యము
చేయవలెను. అట్లుగాక యాజలము జీర్ణమైన సాంతపన కృఛ్రమాచ
రింప వలెను. ఎఱిఁగి యట్టి నీరుత్రావిన బ్రాహ్మణుఁడు సాంతపన
కృఛ్రమును, క్షత్రియుఁడు ప్రాజాపత్యమును, వైశ్యుఁడు దాని
యందు సగమును, శూద్రుఁడు నాల్గవభాగమును బ్రాయశ్చిత్త
ము చేసికొనవలయును. చాకలి మొదలగు కడజాతులవారి పాత్ర
ములయం దున్ననీరు, పెరుఁగు, పాలు నెఱుంగక త్రావిన బ్రా
హ్మణుఁడు రాజు, కోమటియు బ్రహ్మకూర్చముతోఁ గూడిన యు
పవాసమున శుద్ధు లగుదురు. శూద్రుఁడు యథాశక్తి దానము

చేతను, నుపవాసముచేతను శుద్ధుఁ డగును. సద్బ్రాహ్మణుఁ డెఱుంగక యేవిధముచేతనైన మాలవానియన్నమును దిన్న గోమూత్రమును యవలపిండియుఁ బదిదినములు భుజించుటచే శుద్ధి గాంచును. స్నానము మొదలగునియమము గలవాఁడు గోమూత్రముతో వండినయవాన్నము ప్రతిదిన మొక్కొక్కకబళముఁదినుచుఁ బదిరోజులు వ్రతము చేయవలెను. ఎవనియింటనైనఁ జండాలుఁడు తెలియఁబడక కొంతకాల ముండిన, నెఱింగి వచ్చినవానియందు బ్రాహ్మణులు దయచేయుదురు. వేదములం దునుముట్టఁ జదివి ధర్మముల నెఱింగినవారు మునిముఖములవలనఁ బుట్టినధర్మశాస్త్రములఁ జదివి యీపాపమేళనమునకుఁ బ్రాయశ్చిత్తము విధించి వానిని రక్షింతురు. ఆయజమానుఁ డాయింటివారందఱును దినము మూఁడువేళల స్నానములుచేయుచు గోమూత్రముతో వండినయవాన్నమును, పెరుఁగు, నేయి, పాలు వీనిలో నొక్కొక్కదానితో మూఁడు మూఁడు దినములును పిమ్మట నొక్కొక్క దినమును భుజింపవలయును. అభక్ష్యముపోలికగాఁ గాన్పించినట్టియు, నెంగిలి, పురుగు లుండినట్టియు యావకము తినరాదు. పెరుఁగు, పాలు వేర్వేరుగా మూఁడుపలములు నేయి యొకపలమును జేర్చుకొనవచ్చును. రాగియు గంచును వెలివిడితో శుద్ధు లగును. బట్టలు తడిపినఁ బరిశుద్ధము లగును. మృన్మయములు పారవేయునది. కుసుంభము, బెల్లము, ప్రత్తి, ఉప్పు, నూనె, నేయి వీని నతిశయముగఁ గాలుటకు ద్వారమున నుంచి యాయింట నిప్పంటింపవలయును. ఇట్లు శుద్ధి నొంది పిమ్మట బ్రాహ్మణసంతర్పణముచేసి బ్రాహ్మణులకు ముప్పదియావులు నొకయెద్దును దక్షిణ యీయవలెను. మఱియు నాభూమి కట్టఁబడినచోట నలుకుటచేతను, దక్కినచోటఁ ద్రవ్వుటచేతను, బ్రాహ్మణులు నివసించుటచేతను శుద్ధి

నొందును గాని కుండలవలె విడువఁజనదు. పొలమునన్నైనఁ బొరుగూరు వెడలునప్పుడైన నెఱుంగమిచే మాలవాండ్రితో నెల సంపర్కముచేసిన నెలయును, బక్షము సంపర్కముచేసినఁ బక్షమును గోమూత్రిముతోఁడి యవాన్నమును భుజించుటచే శుద్ధినొందును. చాకిత, పాదరక్షలు కుట్టువానిస్త్రీ, ఎఱుకలసాని, చెంచిత వీండ్రిలో నెవతెనైన నాలుగు వర్ణములలో నెవరియింటనైన నెఱుంగరాక యున్నఁ దెలిసినతరువాత వెనుకఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తములో సగమే యాచరింపనగు. ఆయిల్లు నంటింపనక్కఱలేదు. మిగిలినదంతయు నొనర్పవలయును. చండాలుఁడు బ్రాహ్మణాదులలో నెవరియింటినదుమన్నైనఁ జొఱఁబడిన వాని యిల్లు వెడలఁగొట్టి మృన్మయములు తీసివేయవలెను. నేయి మొదలగుద్రవ్యములు నింపినకుండల నెన్నఁడును విడువవలదు. గోమయము కలిపిన నీళ్ళతో గృహమంతయుఁ గడుగ వలయును. బ్రాహ్మణునకు వ్రణమున దుర్గంధరక్తము పుట్టి పురువులుపెట్టిన, గోమయము, గోమూత్రిము, పాలు, పెరుగు, నేయి వీనితో మూఁడుదినములు స్నానము చేసిన, వీనినె త్రావిన శుద్ధుఁ డగును. రాజు బంగారు మైదుమాషములమొత్తు దానము చేసిన శుద్ధుఁ డగును. కోమటి యుపవాసము చేసి గోదానము చేసిన శుద్ధి నొందును. శూద్రుఁ డుపవాసము చేయవలదు. దానముచేతనే పవిత్రుఁ డగును. బ్రాహ్మణులు ప్రాయశ్చిత్తము సంపూర్ణ మను వాక్యమును మ్రొక్కి తలతోఁ గైకొనునది. ఆ వాక్య మగ్నిష్టోమముచేసినఫల మొసంగును. జపము, తపము, యజ్ఞము మొదలగు నన్నిటి లోపము బ్రాహ్మణుల వాక్యముచేతను బూర్తిఁగాంచును. గొప్పరోగము, అలయిక, కఱవు, శత్రువులవలన నుపద్రవము గలిగిన నుపవాసము, వ్రతము, హోమము బ్రాహ్మణులచేఁ జేయింపనగు. ఇట్లు చేయింప కున్నను బ్రాహ్మణుల సంతో

మ పెట్టిన వా రనుగ్రహించి యన్నికోరికలను కలుగఁ జేయఁ జాలుదురు. బలహీనుఁడును, బాలుఁడును, వృద్ధుఁడును ననుగ్రహింపఁ దగుదురు. ఇతరుల ననుగ్రహించినఁ బాపము సంభవించును గాన నట్లు చేయవలదు. ప్రేమచేతనైన, ద్రవ్యమునం దాసచేతనైన, భయముచేతనైన, జ్ఞానముచేతనైన బలవంతుని ననుగ్రహించినవాని పాప మా బ్రాహ్మణులం జెందును. ప్రాణావసానకాలమునఁ బ్రాజాపత్యము మొద లగు వ్రతములు విధించువా రా పాపముఁ బొందుదురు. ఏ మనిన దేవుని స్మరించుట యను గొప్ప కార్యము చెడును. నెమ్మదిగలశరీరముగలవాని కట్టి కార్యహాని లేదు. కాఁబట్టి వెఱవఁ జనదు. స్వస్థునికిఁ బ్రతినిధిగఁ దెలివిలేమిచేఁ దాము వ్రతములుచేసి యతని కావశ్యకములు కా వని చెప్పువార లతనిపాపము పోకుండఁ జేయుటం బట్టి యపవిత్ర మైన నరకమునం బడుదురు. బ్రాహ్మణుల ననాదరించి తాన యొకవ్రతమును గల్పించుకొని యుపవాసముచేసిన నది నిష్ఫల మగును. పాపము నశింపదు. ధర్మజ్ఞు లైన ద్విజులు పెక్కండ్రు ప్రాయశ్చిత్తమును విధించుట ముఖ్యము. ఒక్కవిప్రుఁడైన నట్టి వ్రతమును విధింపఁ జనును. తాన యాలోచించుకొన్న శిశుహత్య వలనఁ గలుగు ప్రత్యవాయము నొందును. బ్రాహ్మణులు సంచరించు నట్టి పుణ్యనది యనఁ బడుదురు. పరిశుద్ధు లగుసుజనులవాక్యముచేతనె పాపులు నిర్మలు లగుదురు. వేదవేత్త లాడినవాక్యముల దేవతలంగీకరింతురు. బ్రాహ్మణుఁడు సకలదేవతాస్వరూపుఁడు. అతనివాక్యము వేరువిధమునఁ గాదు. బ్రాహ్మణుల యంగీకారముతోఁ గూడినయుపవాసము, వత్రము, స్నానము, తీర్థము, మంత్రానుష్ఠానము తపస్సును సంపూర్ణముగ లాభముం గలిగించును. పక్వమగు నన్నమును పురుగు, ఈఁగ, వెండ్రుక తాఁకినయెడల నాయన్నము నడుమ

నీళ్ళు, నించక భస్మమును జల్లవలయును. ఏబ్రాహ్మణుఁడు భోజనముచేయుచు నెడమచేతఁ గాలుతాఁకునో వాడు తనయెంగిలి తిన్నపాపముఁ జెందును. ఎడమచేతితోఁ బాత్రమును బట్టియుండక భుజించినను నాపాపమె కలుగును. పాదరక్షలు తొడిగికొని మంచముపైఁ గూర్చుండి, నిలుచుండియు భుజింపవలదు. భోజనముచేయుచున్నపుడు కుక్కను మాలవానిని జూచినను భుజింపరాదు. ఏయన్నము తినఁ గూడదో, అన్న మెట్లుశుద్ధిఁ జెందునో యదియంతయుఁ బరాశరుఁడు చెప్పినట్లు మీకుఁ దెలుపుదును. ద్రోణముగాని, యాఢకముగాని బియ్యముపెట్టి వండినయన్నము కుక్కయైనఁ గాకియైన నెంగిలిచేసినఁ దాను బండితుఁడైన నీయన్న మెట్లుశుద్ధిఁజెందు నని యడుగవలయును. వారు నిరూపించినట్లు శుద్ధి చేయవలయును గాని యంతయన్నము విడువరాదు. వేదమును వానియంగములు నెఱిఁగి ధర్మశాస్త్రమును బాలించునట్టి బ్రాహ్మణులు, ముప్పదిరెండుకుంచములు ద్రోణమనియు, రెండుకుంచము లాఢకమనియు నిర్ణయించిరి. వేదములు ధర్మశాస్త్రములు నెఱింగినవా రీపరిమాణము గలద్రోణమైన నాఢకమైన బియ్యముతో వండినయన్నమె పరిశుద్ధిఁ జెందునని తలంపుదురు. బ్రాహ్మణుఁడు స్వల్పమైన యన్నము కాకులైనఁ గుక్కలైన నెంగిలిచేసినను గోవుగాని గాడిదెగాని మూర్కొన్నను బాఱవేయునది. ధనికునియొక్క ద్రోణపరిమితమును, పేదవానియొక్క యాఢకపరిమితము నగునన్నము శుద్ధిచేయఁదగును. తాఁకినదియు, చోంగతగిలినదియు నగు నగునన్నమంతయుఁ దీసివేసి బంగారముతోఁ గూడినయుదకము చల్లి యగ్నిచేఁగాఁచవలయును. ఇట్లాయన్న మగ్ని బంగారు నీరు విప్రులవేదనాదముచేతను దక్షణము భుజింపఁదగినది యగును. నేయి, యావుపాలు, వీనిని గుక్కలు మొదలగునవి యెంగిలిచేసినఁ గొంచెమైన విడువవలయును. అధికమైన నేయికాఁచుటచేతను పాలు అగ్ని మంటచుట్టు త్రిప్పుటచేతను శుద్ధములగును.

ఆఱవయధ్యాయము సంపూర్ణము.

# శ్రీపరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### సప్తమాధ్యాయము.

అనంతరము పరాశరుఁడు పలికినట్లు వస్తువుల శుద్ధి వక్కాణించెను. కఱ్ఱవస్తువులు చెక్కుటవలన శుద్ధినొందును. కంచు వెలిమిడిచేతను, రాగి పులుసుచేతను శుద్ధములగును. వ్యభిచరించిన స్త్రీగర్భధారణము లేకుండిన రజోదర్శనమువలన శుద్ధిఁజెందును. వీథులనుండి వచ్చిన నీరు చేరినయేరు, ప్రవాహవేగముచేఁ గలఁక పోయినతోడనే పరిశుద్ధిచెందును. బావులు, నూతులు, చెఱువులు, నేహేతువుచేతనైన నపవిత్రతనొందిన నూఱుకడవలనీళ్ళు తోడి పాఱఁబోసి పంచగవ్యములు చల్లినం బవిత్రము లగును. ఎనిమిదేండ్లయీడుగల కన్య గౌరియనియు, తొమ్మిదియేండ్లది రోహిణియనియుఁ బదియేండ్లది కన్యయనియుఁ బిలువఁబడును. అటుపిమ్మట రజస్వల యనియుఁ జెప్పఁబడును. పండ్రెండవయేఁడు వచ్చినకన్య కెవఁడు పెండ్లిసేయఁడో వాని పితరులు నెలనెలయందు నాకన్యరజస్సు త్రావుదురు. కన్యపెండ్లిలేక రజస్వలయైన తల్లి, తండ్రి, పెద్దన్న మువ్వురును నరకము నొందుదురు. ఏబ్రాహ్మణుఁడు కావరమున నెఱుఁగక యాకన్యకఁ బెండ్లాడునో వానితో మాటలాడరాదు. వానిపఙ్క్తి నుంచుకొని భుజింపరాదు. పెండ్లికాకుండ రజస్వలయైన కన్య వృషలి; దానిమగఁడు వృషలీపతియనంబడును. ఎవ్వఁడు వృషలితో నొకరాత్రి సంగమించునో వాఁడు మూఁడుసంవత్సరములు అనుదినము భిక్షాన్నముఁ దిని గాయత్రి

జపించిన శుద్ధిఁజెందును. ప్రొద్దుగ్రుంకినపిమ్మటఁ జండాలుని, బతితుని, బురుటాలిని, బీనుఁగును స్పృశించినఁ జంద్రుని జూడవలయును. సంభవింపకున్న నగ్నినైన బంగారునైనఁ జూచి బ్రాహ్మణులసమ్మతిని బొంది స్నానముచేసిన శుద్ధిఁగాంచును. వాకిటినుండి బ్రాహ్మణస్త్రీ లొకరినొకరు స్పృశించిన స్నానపర్యంతము భోజనములేకుండినఁ, బవిత్రురాం డగుదురు. ముట్టుతలైనబ్రాహ్మణస్త్రీయును రాజస్త్రీయు నొండొరులం దాఁకిన మొదటిది యర్ధకృఛ్రమును, రెండవది నాల్గవభాగముకృఛ్రమును నాచరింపవలయును. వెలుపలనుండినబ్రాహ్మణస్త్రీయుఁ, గోమటిస్త్రీయు నన్యోన్యము స్పృశించిన బ్రాహ్మణస్త్రీ ముప్పాతికకృఛ్రమును, గోమటిస్త్రీ పాతికకృఛ్రము నాచరింపవలయును. విప్రవనితయు శూద్రస్త్రీయురజస్వలలై పరస్పరము స్పృశించినఁ బాఊత కృఛ్రముచేతను, శూద్రస్త్రీ దానముచేతను బవిత్రలగుదురు. రజస్వలయైనస్త్రీ నాల్గవదినమున స్నానముచేసి శుద్ధురాలగును రజస్సు నివర్తించినపిదప దేవతలయొక్కయుఁ బితరులయొక్కయుఁ గార్యములు చేయనర్హురా లగును. ప్రతిదినము స్త్రీలకు రోగవశమున రజస్సు స్రవించిన దానిచే నపవిత్రతలేదు. అది యకాలమందుఁ గలిగినదిగాన వైకాలిక మనఁబడును. రజస్సు ప్రవర్తించుచుండునంతకాలము దైవపితృకర్మముల వంటమొదలగునవి యాచరింపఁదగదు. రజస్సు స్రవించుట మానినపిదప సంగమమునందును, ఇంటిపనులు చేయుటయందును యోగ్యతకలుగును. మొదటిదినమునఁ జండాలస్త్రీయును, రెండవదినమున బ్రాహ్మణుని జంపినస్త్రీయును, మూఁడవదినమునఁ జాకితయునుగఁ జెప్పఁబడును. నాల్గవదినమున శుద్ధురాలగును. రోగపీడితునకు స్నానముచేయు నావశ్యకము సంభవించిన రోగము లేనివాఁడు పదిసారులు స్నానముచేసి ప్రతిపర్యాయమును రోగిని స్పృశించుచు

వచ్చిన శుద్ధికలుగును. ఎంగిలిచేసికొన్న బ్రాహ్మణుని, నెంగిలిచేసి
కొన్న బ్రాహ్మణుఁడు, కుక్క, శూద్రుఁడు తాఁకిన నొకరాత్రి యు
పవాసముచేసి పంచగవ్యము పుచ్చుకొన్న శుద్ధిఁజెందును. ఎంగిలిచే
సికొనిన శూద్రుఁడు, ఎంగిలిచేసికొనని బ్రాహ్మణుని దాఁకిన నావి
ప్రుఁడు స్నానమువలన శుద్ధుఁడగును. ఎంగిలిచేసికొన్నశూద్రుఁ డ
ట్టిబ్రాహ్మణుని దాఁకిన బ్రాజ్యాపత్య మాచరింపవలయును. కల్లు
తాఁకినకంచు తక్రమెనపట్టుటచేతను, గాల్చుటచేతను శుద్ధమగును
గాని వెలిమిడితోఁ దోముటచేతనె పవిత్రముకాదు. కంచు, ఆవా
ఘ్రాణించినను, శూద్రుఁ డెంగిలిచేసినను, కుక్కలు కాకులు పాడుచే
సినను బదిమాఱులు వెలిమిడితోఁ దోముటచేతఁ బవిత్రమగును.
కంచుపాత్రమునఁ బుక్కిటిని రుమిసినను, గాళ్ళుగడిగినను దాని నా
ఱునెలలు భూమిలోఁ బాఁతిపెట్టి మఱల వాడుకొనఁదగును. ఇనుప
వస్తువులినుపవనిముట్లతో నొరయుటచేతను సీస మగ్నియందుంచుటచేత
ను విశుద్ధములగును. దంతములు, ఎముకలు, కొమ్ములు, వెండి, బం
గారు, రత్నములు, వీనితోఁ జేయఁబడినవస్తువులును, శంఖమును నీటి
తోఁ గడిగిన శుద్ధములగును రాతిచిప్ప మఱియొకరాతితో రాచికడి
గిన శుద్ధమగును. మంటికుండ కాల్చుటచేతను, ధాన్యము నీళ్ళుచల్లు
టచేతను శుద్ధములగును. వెదురుచాఁపలు మొదలగునవియు, నారచీర
లును, తెల్లపట్టుబట్టలు, దూదిబట్టలుఁ, గంబళి, భుజపత్రచర్మములు వీనికి
నుదకము చల్లుటచే శుద్ధికలుగును. ముంజగడ్డితో నల్లినయాసనమును,
చేఁటయును, జనపనారగోనెలు, పండ్లు, త్రోళ్ళు, కట్టుత్రాళ్లును జలము
ప్రోక్షించుటచే శుద్ధములగును. దూదిపఱుపులు, తలగడలు, రంగుబ
ట్టలు, మొదలగునవి యెండవేసి పిదప నీళ్ళుచల్లిన శుద్ధిగాంచును.
పిల్లులు, ఈఁగలు, పురుగులు, పిట్టలు, కప్పలు నివియపవిత్రములను

స్పృశించి పవిత్రములను స్పృశించినను ఎంగిలిలేదు. కాళ్ళు గడిగికొనుట మొదలైనపనులయందు నేలఁబడి వచ్చిన నీరు తాఁకినను, మాటలాడునపుడు ఒండొరు నోటితుంపురు లొడలిపైఁ బడినను, భోజనము చేసినపిదపఁ గడిగినను వదలక చేతిచమురంటియున్నను ఎంగిలిలేదు. తమ్ములము, చెఱకు, పండ్లు, పెండ్లివేళఁ దినఁబడు పెరుఁగు మొదలైనవి యజ్ఞముఁనఁద్రావఁబడు సోమరసము, వీనియందు, భుజియింపఁగ మిగిలినచమురునందు వలెనే యెంగిలిదోషము లేదని ధర్మజ్ఞులు చెప్పుదురు. వీథులలోని బురదనీళ్ళు, ఓడలు, త్రోవ, గడ్డి, పండిటికలతోఁగట్టిన చెట్టుతీనియలు మొదలగునవియు గాలిచే నెండచేతను శుద్ధిఁజెందును. జారీకొమ్ము మొదలగుదానినుండి యెడతెగక పడెడు నుదకధారయును, గాలిచే రేఁగినధూళియును స్త్రీలు, ముదుసలులు, పిల్లలును నెన్నఁడు నశుచిలేనివారు. శత్రుసైన్యమువలన దేశమున కుపద్రవము కలిగినప్పుడును, బరదేశమున నున్నయప్పుడును, రోగములు విపత్తులు వచ్చినప్పుడును దనయొక్కయుఁ దనకుటుంబమువారియొక్కయు దేహసంరక్షణము చేసికొనినపిమ్మట శాస్త్రీయమగుధర్మమును జక్కఁగా నాచరింపవలయును. తెగులు మొదలైనవానిచే దార్ఢ్యము లేనివాఁడపవిత్రవస్తువులతో నైన నన్యవస్తువులతో నైన దేటి నెమ్మది కలిగినపిమ్మట ధర్మము చక్కఁగా నాచరింపవలయును. ఆపద గడచినపిమ్మట ధర్మము నాలోచించి శుద్ధిసంపాదించుకొని స్వస్థచిత్తుఁడైన ధర్మము చక్కఁగా నాచరింపవలయును.

# శ్రీపరాశరస్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### అష్టమాధ్యాయము.

కట్టుత్రాళ్ళతో నున్నయావు లటునిటు నేరీతినో త్రాడుబిగిసి
చచ్చినయెడఁ దలంపులేకుండ వచ్చినయీపాపమునకుఁ బరిహారమెట్లు
కలుగును? వేదములును, వానియంగములును, ధర్మశాస్త్రము నెఱింగి
స్వధర్మము ననుసరించు బ్రాహ్మణుల సన్నిధికిం జని వారితోఁ దన
పాపమంతయు విన్నవించునది. వేదము చదివి యర్థమెఱింగి కర్మము
లు చేయువారు బ్రాహ్మణు లనఁబడుదురు. సవితను దెలుపు గాయ
త్రియొక్క జపమును సంధ్యోపాసనమును, అగ్నికార్యము చేయుట
యు లేక వ్యవసాయముచేసికొని బ్రదుకువారు బ్రాహ్మణులను పేరు
మాత్రము పొందుదురు. వ్రతములు చేయుటయు, వేదములు చదువు
టయు లేక బ్రాహ్మణత్వజాతిమాత్రమున బ్రదుకువారు వేలకొలఁ
ది (కూడినను బరిషత్తు) సభ యనఁబడదు. ధర్మశాస్త్రములు చదివి
పండితుల మనుకొనుచును బుద్ధిమాంద్యమునఁ బొరపడి యెఱుంగక
యేపాపమునకుఁ బ్రాయశ్చిత్తము తప్పఁ జెప్పుచున్నారో యాపాప
ము నూఱువిధముల వారిని జెందును. ధర్మశాస్త్రము చదువకయు వి
నికిచేఁ బ్రాయశ్చిత్తము సమముగాఁ జెప్పిన దాని నాచరించువాఁడు
పవిత్రుఁడగును. చెప్పినవాఁడు ధర్మశాస్త్రవచన ముదాహరించుట
లేమిచేఁ బాపము నొందును. వేదములు పాంతముగాఁ జదివినవారు స

లుగురైన ముగ్గురైన నైకమత్యమున నిశ్చయించినది ధర్మము. ఐకమత్యము నొందనివారు వేలకొలఁది వచన ముదహరించి చెప్పినను ధర్మము కాదు. ధర్మశాస్త్రతాత్పర్యము న్యాయముగ నిష్కర్షించి సత్యమగుధర్మమును విధించువారికిఁ బాపము వెలుచుచున్నది. రాతియందున్న నీరు గాలిచేతను, ఎండచేతను, నశించునట్లు సభవారి యాజ్ఞచే నానరునిపాపము నశించును. రాతియందున్న నీరు పూర్వమునందువలె రాతియందునుండక యెండను గాలిని జెందక నశించినట్లు పాపము చేసినవానియందు నుండదు. సభవారిని జెందదు. స్వరూపనాశనమును పొందును. వేదములు చదివి యాహితాగ్నులు సమర్థులు నగుబ్రాహ్మణులు నలుగురైన ముగ్గురైనఁ బరిషత్తని చెప్పఁబడుదురు. ఆహితాగ్నులు కాకున్నను, వేదములును వేదాంగములును దుదవఱకుఁ జదివి ధర్మము లెఱింగినవా రైదుగురైన ముప్వురైనఁ బరిషత్తనఁ బడుదురు. బ్రహ్మజ్ఞానము గలిగి యజ్ఞములు చేయుచు వేదములు చదువుటకొఱకు వ్రతములొనర్చి స్నానము చేసినవారిలో నొక్కఁడును బరిషత్తగును. ఇట్లయిదుపక్షములు చెప్పఁబడినవి. వారు దొరకకున్నఁ దమవృత్తిచేతనే సంతోషము గలవారు ముగ్గురు పరిషత్తని చెప్పఁబడుచున్నారు. అటుపిమ్మట బ్రాహ్మణులని పేరుమాత్రము పొందినవారు వేలకొలఁది యున్నను బరిషత్తు కారు. కఱ్ఱతోఁ జేయఁబడిన యేనుఁగు, తోలుతోఁ జేయఁబడిన మృగము వేదము చదువనిబ్రాహ్మణుఁడు వీరు ముగ్గురుఁ బేరుమాత్రము పొందువారు. నిర్జన మగుచోటు గ్రామమనియు, నీరులేనిది నూయి యనియు, వెలిమిడియందు వేయుట హోమమనియుఁ జెప్పఁబడినట్లు వేదముచదువనివారు బ్రాహ్మణు లనఁబడుచున్నారు. నపుంసకుఁడు స్త్రీలయందు వ్యర్థుఁడగునట్లును, జౌటినేల పండనియట్లును, మూర్ఖున కిచ్చినధనము

నిష్ఫల మగునట్లును వేదాధ్యయనము లేనివిప్రుఁడు కొఱమాలినవాఁడు. చిత్తరువు లనేకావయవములతోఁ నేర్పఱుపఁబడియు మెల్లగ రంగులువేసిన వెనుకఁ బ్రకాశించులాగున జన్మచేతఁ గలిగినబ్రాహ్మణ్యము సమంత్రకములైన కర్మలచేత హెచ్చును. ఉపనయనము మొదలగుసంస్కారములుగల వానితోఁ గలసి బ్రాహ్మణు లనుపేరు పొందినవారు ప్రాయశ్చిత్తమును విడిచిన నాపాపకర్ము లగుబ్రాహ్మణులును వాఁడును నరకరమును బొందుదురు. వేదము చదువుచున్నవారును బంచయజ్ఞములం దాసక్తిగలవారు నైనబ్రాహ్మణులు పంచేంద్రియములచే సుఖమనుభవించుచున్నను మూఁడులోకములఁ దరింపఁజేయఁ జాలుదురు. శ్మశానములం దుంచఁబడి ప్రజ్వలించి సమస్తము దహించునగ్నివలె వేదవేత్త యగుబ్రాహ్మణుఁడు సర్వాన్నములు తిన్నను దైవమె యనంబడును. జలమున నపవిత్రము లగు వస్తువు లన్నియు నుంచఁబడిన యట్లే సమస్తపాపమును బ్రాహ్మణశ్రేష్ఠుని యందుంచవలెను. వారట్లే పవిత్రులఁజేసి పవిత్రులుగాన యుందురు. గాయత్రిలేని బ్రాహ్మణుఁడు శూద్రునికంటె నపవిత్రుఁడగును. గాయత్రిచేఁ బ్రతిపాదింపఁబడు పరమాత్మతత్త్వ మెఱింగిన విప్రులు జనులచేఁ బూజింపఁబడుదురు. దుస్స్వభావుఁ డయ్యును బ్రాహ్మణుఁడు పూజింపఁదగును. శూద్రుఁడు వశీకృతేంద్రియుఁడయ్యును బూజింపఁదగఁడు. ఎవఁడైనఁ బెద్దయావును విడిచి మిక్కిలి పాలిచ్చుగాడిదెను బితుకఁ బోవునా? ధర్మశాస్త్ర మనురథమెక్కి వేదమనెడి కత్తిఁదాల్చిన బ్రాహ్మణులు లీలగానైన దేనిని జెప్పుదురో యది పరమధర్మ మని చెప్పఁబడ్డది. నాలుగువేదములు చదివినవాఁడును ధర్మాదిప్రమాణజ్ఞుఁడును, వేదషడంగముల నెఱింగినవాఁడును, ధర్మశాస్త్రములు చదివినవాఁడును, గృహస్థాశ్రమము మొదలగు నా

క్రమము గలవాఁడును బదుగురకుఁ దక్కువగానివారు ముఖ్యసభ యనఁబడుదురు. స్వల్పములకుఁ బ్రాయశ్చిత్తము బ్రాహ్మణులు విధింపఁజనును. గొప్పకార్యములయందు రాజసమ్మతిని బొందికాని తాము పరిహారమువిధింపరాదు. అట్టిబ్రాహ్మణుల నుల్లంఘించి రాజు ప్రాయశ్చిత్తము చేయింపఁగోరిన నాపాపము నూఱువిధముల రాజుం బొందును. ఎల్లప్పుడు దేవాలయమునెదుటఁ బ్రాయశ్చిత్తము నిర్దేశించి యాత్మశుద్ధి కొఱకు కృఛ్రముచేసి వేదమాతయగు గాయత్రి జపియిం చునది. గోవధముచేసినవాఁడు జుట్టుతోడఁ దల గొఱిగించుకొని మూఁడువేళల నదిమొదలైనవానియందు స్నానముచేసి రాత్రి గోవుల మధ్యమున నివసించి పగలు గోవులతో సంచరింపవలెను. ఎండ, వాన, చలి, మిక్కిలిగ వీచుగాలి వీనివలన గోవులకు యథాశక్తి సంరక్షణ ముచేసిఁ గాని తనరక్షణముచేసికొనరాదు. తనయొక్కయైనఁ బరుల యొక్కయైన నింటనైనఁ, బొలముననైనఁ గళ్ళముననైన నావు మేయు చున్నను, దూడ పాలు ద్రావుచున్నను నివారించువారితోఁ జెప్పరాదు. ఆవులకు నీళ్ళు పోసినపిదపఁ దానుద్రావవలెను. అవి యింటికి వచ్చు చున్నప్పుడు తానును రాఁజనును. ఆవు తెగులుచేఁ బడినను, బురద లోదిగఁబడినను యావచ్ఛక్తితో లేవనెత్తవలెను. బ్రాహ్మణులను గోవులను రక్షింపఁ బ్రాణములు విడువ సాహసించువాఁడు చచ్చినను బ్రదికినను బ్రహ్మహత్యవలన విడుపుఁజెందును. గోహత్యకుఁ దగున ట్లు ప్రాజాపత్యమును విధింపవయును. కావునఁ, బ్రాజాపత్యమును నా లుగువిధముల విభజింపవలయును. ఒకసంవత్సరము, రెండుసంవత్సర ములు, మూఁడేండ్లు, నాలుగేండ్లు వయస్సుగల యావును జంపినవారు క్రమముగ నొక్కొకదినము, రెండురెండుదినములు మూఁడుమూఁడు దినములు, నాలుగునాలుగుదినములు, నొంటిపూఁటభోజనము, రాత్రి

భోజనము, నన్నాదిక మడుగకుండుటయు, నుపవాసమును, చాల్గిటిని జేయవలయును. ప్రాయశ్చిత్తము చేసికొన్నపిదప బ్రాహ్మణులకు భోజనము పెట్టి దక్షిణ యిచ్చి శుద్ధిగలిగించు పవమానసూక్తములు మొదలైనవాని జపింపవలయును. గోవధముచేసినవాఁడు బ్రాహ్మణులకు భోజనముపెట్టుటచేత శుద్ధినొందును సందియము లేదు.

---

# శ్రీ ప రా శ ర స్మృ తి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

## నవమాధ్యాయము.

గోవులఁ గాపాడుటకొఱకు మేయకుండ నడ్డగించినను, గట్టిపెట్టినను దోషములేదు. అది బుద్ధిపూర్వకమైన గోహత్య యని యూహింపవలెను. దండముకంటెఁ (చెప్పఁగల గుణములుగలది) పెద్దది యగుదుడ్డు మొదలైన దానితో నావును బడఁగొట్టి చంపిన వెనుకఁ జెప్పినదానికి రెండంతలు ప్రాయశ్చిత్తము నాచరింపవలయును. రోధము, బంధనము, యోక్త్రము, పాతము నని గోహత్య నాలుగువిధము లగును. రోధమున నాల్గవభాగమును, బంధనమున సగమును యోక్త్రమున ముప్పాతికయుఁ, బాతమున నంతయుఁ బ్రాయశ్చిత్తము చేసికొనవలయును. దొడ్డి యిల్లు చొరరానిత్రోవలు, మెఱకయుఁ బల్లము నగుచోట్లు, పెళ్ళు నముద్రములు చెఱువులు మొదలగువానియందు,

నదీసంగమమునను, గాలినచోటను నాఁగుటచే గోవులు చచ్చుట రో
ధ మనఁబడును. మెడత్రాడు, కట్టుత్రాడు, మఱి యేదైనఁ ద్రాళ్ళు,
కంఠమున నందమునకుఁ గట్టఁబడు గంటలత్రాడు, నానటిగవ్వలత్రా
డు, యిట్టివానిచేఁ గట్టఁబడి యింటనైన నడవియందైన నావుచచ్చుట
యుఁ, గట్టకుండియు నిట్టిత్రాళ్ళఁ దానె చిక్కుకొని చచ్చుటయు బం
ధనమని తెలియవలయును. నాఁగలి, బండి, కళ్ళమందలిరాడు, వీనికిఁ
గట్టఁబడుటచేతనైన, వీపున గోనెలు వేయుటచేతనైన బాధకలిగి వృష
భము చచ్చుట యోక్త్రమువలనఁ గలిగినది. కావరించి యొడలెఱుం
గక చిత్తవిభ్రమమొంది తెలిసియో తెలియకయో, తలంచియో త
లంపకయో, యాగ్రహించి కఱ్ఱలతోనైన, రాళ్ళతోనైన నావును గొ
ట్టుట యది చావకున్నను ఘాత మనఁబడును. బొట్టనవ్రేలంత లావు
ను జేతెఁడు పొడవును బచ్చిదియునై యాకులతో నున్నది దండ మ
నఁబడును. పూర్వము తెగులుగొని చిక్కియుండిన యావు దండము
తోఁ గొట్టినంతఁ మూర్ఛిల్లి పడిన నది మఱల లేచి నైదు, ఏడు, ప
ది నైన నడుగులు నడచినను మేఁత మేసినను, నీళ్లు, త్రాగినను పాప
ములేదు. ఆవు చూలునిలిచినది మొదలు పక్షముదనుకఁ బిండమనియు
నెలదనుక సమ్మిశ్రితమనియు, నాలవనెలతుద దనుక నచేతనమనియు,
బిదపసచేతనమనియు నాలుగువిధముల విభజింపఁబడును. పిండము
పోఁగొట్టినఁ బ్రాజాపత్యమున నాల్గవభాగమును, సమ్మిశ్రితమున సగము
ను, నచేతనమున ముప్పాతికయు, సచేతనమున సర్వము నాచరింపవల
యును. మొదటిదానియందు నొడలివెండ్రుకలును, రెండవదానియం
దు గడ్డమును, మూఁడవదానియందు జుట్టువిడిచియును, నాల్గవదాని
యందు జుట్టుకూడను క్షౌరము చేయించుకొనవలయును. మొదటిదాని
యందుఁ బంచెలచాఁపును, రెండవదానియందుఁ గంచుపాత్రమును,

మూఁడవదానియందు వృషభమును, నాల్గవదానియందు నావు నెద్దు
ను దానముఁచేయవలయును. అన్నియవయవములు పూర్ణములై, తల
మెడ మొదలగు నవి యేరుపడి కడుపున నిటునటు తిరుగుచుఁ గసఁబ
డు గోవుదూడ వధించిన రెండుప్రాజాపత్యములు చేయవలయును. రా
తితోనైనఁ గఱ్ఱతోనైన గోవుకొమ్ము విఱుఁగ గొట్టినవాఁడు నాల్గవ
భాగమును, ఎముక విఱుగఁగొట్టినవాఁడు సగమును, చెవియూడఁ గొ
ట్టినవాఁడు ముప్పాతికయు, బడఁగొట్టినవాఁ డంతయుఁ బ్రాజాపత్య
ము నాచరింపవలయును. కొమ్ములు, ఎముకలు, నఖము, విఱుగఁగొ
ట్టఁబడినమీఁదట నాగో వాఱుమాసములదనుక బ్రదికిన వధప్రాయ
శ్చిత్తము లేదు. వ్రతము చేయువాఁడు పుండుపడినచోటను, విఱిగిన
చోటను జమురు రాచుచును మఱల దిట్టపడుదనుక మేఁతవేయుచును,
నుండవలయును. అన్నియవయవములు బాగుపడుదాఁక దానిచక్కఁ
గ మేపి బ్రాహ్మణునియెదుట మొ్రక్కి విడువవలయును. ఇట్లుచేసిన
నవయవము లన్నియు సంపూర్తిగాక, యొడలు చిక్కియుండిన వానికి
విధింపఁబడిన ప్రాయశ్చిత్తమున సగము నిర్దేశింపవలెను. అచ్చు
పోయుటయు, దానికి ముందుగఁ బసుపు మొదలగుదానితో గుర్తు
చేయుటయు లేనియెద్దునకుఁ బరువెత్తినను దింపినను రాత్రి రక్ష
ణమునకు మేయనీయక కట్టిపెట్టినను దోషములేదు. ఎక్కువకా
ల్చిన నాల్గవభాగమును, నెక్కువ బరు వెత్తిన సగమును, ముక్కు
నఁ ద్రాడుపోయఁ జల్లిపొడిచిన ముప్పాతికయుఁ, బడిచచ్చునో యని
తోఁచు నదులఁ గొండలఁ ద్రిప్పి నశింపఁజేసిన నంతయుఁ బ్రాయశ్చి
త్తము చెప్పనగును. ఆవును గఱ్ఱతోఁ గొట్టి చంపిన సాంతపనమును
(దీనిలక్షణము చెప్పఁబడఁగలదు) మంటిబెడ్డలతోఁ గొట్టిచంపినఁ బ్రా
జాపత్యమును, రాళ్ళం గొట్టిచంపినఁ దప్తకృచ్ఛ్రమును నాయుధమునఁ

జంపిన నతికృచ్ఛ్రమును) జేసిన శుద్ధులగుదురు. సాంతపనమున నైదు గోవులును, ప్రాజాపత్యమున మూఁడును, దప్తకృచ్ఛ్రమున నెనిమిది యు, నతికృచ్ఛ్రమునఁ బదుమూఁడును దానము చేయవలయును. ఇత రులజంతువులఁ జంపిన యజమానులకు మత్రియొక జంతువునైన, తగు వెలనైన, నీయఁ జనుననిమనువు చెప్పెను. కట్టిపెట్టఁబడియున్న యెద్దు గృహముకాలి చచ్చినఁ బరాశరుఁడు చెప్పినట్లు ఒకపాదము కృచ్ఛ్రము యథాశాస్త్రముగఁ జేయఁ జనును. మేయకుండ నాఁపుట, కట్టిపె ట్టుట, బరువెత్తుట, కొట్టుట, కొండలపైఁ దోలుట, మెడనుబలుపును గట్టుట ఈయాఱును గోహత్యకుఁ గారణము లగును. రక్షణార్థ మవ యవములఁ గట్టిన త్రాటితో గోవు చచ్చిన నాపాపము సగము ప్రా యశ్చిత్తమునఁ బోవును. కొబ్బరిపీఁచు, జనపనార, ముంజగడ్డి, నూ లు వీనితోవేయఁబడిన త్రాళ్ళచే, గొలుసులచే గోవులఁ గట్టరాదు. వేరుత్రాళ్ళు దొరకక కట్టినను మెలఁకువతో గొడ్డలి పుచ్చుకొని కని పెట్టి యుండవలెను. దర్భత్రాళ్ళతోనైన, రెల్లుత్రాళ్ళతోనైన దక్షిణ ముఖముగ గోవును గట్టిపెట్టవలయును. ఈత్రాళ్ళ నిప్పు దగులుకొని కాలినను బాపములేదు. ఈత్రాడునఁ గాఁడయేదైన నుండికాలిన నా దోషము గాయత్రీజపమువలనఁ బోవును. ఆవును, నూతులు బావులు న్నచోటికిని, చెట్లునఱకెడుచోటికిని దోలినను, మాంసము తినువారి కమ్మినను గోహత్యచేసినవాఁ డగును. అచ్చుపోసినవు డాఁబోతును బూజించి పరుగెత్తింతురు. అప్పుడు టొముక్కు, చెవి కడుపైన బద్దలయి నైనఁ, బాడునూతఁ బడివెలికి లాగునపుడు మెడ కాళ్లు విఱిగినైనఁ జచ్చినఁ ద్రిపాదకృఛ్రము చేయవలెను. ఆవులు లోఁతునూతులలోఁ, బెద్దచెఱువులలో, నదులయొనకట్టలలోను నీళ్ళుత్రావదిగి చచ్చిన య జమానునకుఁ బాపములేదు. ధర్మము కొఱకు నూతులు, ఏటి రేవులు,

చెఱువు రేవులు, మఱి యేవిధమైనఁ ద్రవ్వించినవారు వానియం దావులుపడి చచ్చినను బాపముం బొందరు. ఇంటిలోనికి వెడలుచు వచ్చుచుండెడు మార్గమునను, బసులసాలయందును గోతులు త్రవ్వినవారును, ఇంటిపనుల కాపులుతిరిగెడు చోట గోతులు త్రవ్వినవారును, ఆ గోతులయం దావులుపడి చచ్చినఁ బాపముం బొందుదురు. రక్షణముకై రాత్రి త్రాటితోఁ గట్టిపెట్టఁబడిన యావులు పాములచేతఁ గాని పులులచేతఁగాని చంపఁబడినను, ఇంట నిప్పంటుకొని పిడుగుపడి చచ్చినను యజమానునకుఁ బాపములేదు. శత్రువు లూరు కొట్టినపుడు బాణములు తగిలినైన, నిల్లువిఱిగిపడినైన, నతివర్షము గురిసినైన నావులు చచ్చినను స్వామికిఁ బాపములేదు. ఆవులు యుద్ధమునఁ జచ్చినను, శాకల నగ్ని యంటించుటచేఁ జచ్చినను, అడవినిప్పున నూరుతగులుపడి చచ్చిన నధిపతికి దోషములేదు. రోగము మాన్పుటకుఁ గాల్చుటకైనఁ గోయుటకైనఁ గట్టినను, గర్భము వెడలింప యత్నించినను జావుసంభవించినను నాపనులు చేయువారికిఁ బాపములేదు. కట్టుటచేతనైన మేఁత యాటంకపెట్టుటచేతనైనఁ జెక్కు గోవులు చచ్చిన వైద్యుఁడు శాస్త్రము తప్పి చికిత్స చేసినప్పుడువలె రెండంతలు పాపము వచ్చును. ఆవులు, నెద్దులు చచ్చిపోవుచుండఁ దప్పింప యత్నింపక చూచుచుండు జనులందఱుఁ బాపముం బొందుదురు. ఒక్కగోవును బలువురు జనులు కూడి కొట్టి చంపినపుడు, ఎవని దెబ్బవలనఁ జచ్చుటయుఁ దేటపడకున్న రాజుయొక్క పురుషులు దైవ శోధనముచేఁ గొట్టిన వాని వేఱుపఱిచి ప్రాయశ్చిత్తము చేయింపవలెను. దైవవశమున నొక గోవును బలువురు చంపిన వారందఱు గోహత్యకు విధింపఁబడిన ప్రాయశ్చిత్తమున నాల్గవభాగము చేసి కొనవలయును. కొట్టిన రక్తమగపడును; తెగులుకొన్న చిక్కియుండును; పాము కఱచిన చొంగలు కలుగును; ఇట్టి

గురుతులచే వెదకి కారణము కనుఁగొన వలయును. దెబ్బలు కనుపడ కుండిన మేఁతకుఁ దోలిన మేయక త్రోవపట్టి నడచుట, లోపల నవయవములు విఱుగుటకు గురుతుగా నుండును. సమస్తశాస్త్రము లెఱింగిన ముఖ్యుఁడైన యామనువుచేతను నిట్లే గోహత్య చేసినవాఁడు చాంద్రాయణము చేసికొనునది యని ప్రాయశ్చిత్తము విధింపఁ బడినది. తల వెండ్రుకల నుంచుకొనఁదలఁచిన నీప్రాయశ్చిత్తము రెండంతలు చేయవలెను. అట్టి వ్రతములు చేసినపుడు దక్షిణయు రెండంత యీయవలెను. రాజైన రాజకొడుకైన మిక్కిలి వినికిగల బ్రాహ్మణుఁడైన క్షౌరము చేయించుకొనకుండిన నిట్లు ప్రాయశ్చిత్తము చెప్పవలయును. సువాసినులకును, కన్యలకును వపనము చేయింపవలసి నపుడు వెండ్రుక లన్నిటి నెత్తిపట్టి రెండంగుళములు మాత్రము కత్తిరింప వలయును. స్త్రీలకు మొదళ్ళంట క్షౌరమును, దూరముగ నావు లున్నచోట పరుండుటయుఁ, గూర్చుండుటయు, నావుల దొడ్డియందు రాత్రి నివసించుటయుఁ, బగలు గోవుల వెంబడిఁ జనుటయు, నదులు సముద్రములు గలియు చోటుల నడవులయందును నివసించుటయుఁ, జర్మములు ధరించుటయుఁ గూడవు. తక్కిన వ్రతమే చేయనగును. మూఁడు వేళల స్నానమును, దేవతలఁ బూజించుటయును, కృఛ్రము చాంద్రాయణము మొదలగు వ్రతములు చుట్టముల నడుమఁ జేయుటయు స్త్రీల కావశ్యకములగును. వ్రతము సాంతమగు దనుక నింట నెప్పుడునుండి పవిత్రురాలై నీమము నడుపవలయును. ఈ లోకమున నెవఁడైన గోహత్యఁ జేసి యెవరికిఁ దెలియకుండఁ జేయఁ గోరిన, వాఁడు భయంకరమైన కాలసూత్రమనెడు నరకముం బొందును. నిస్సందేహము. ఆ నరకము వలన విడివడి మనుష్యలోకమున నపుంసకుఁడును, దుఃఖము గలవాఁడును, కుష్ఠరోగము గలవాఁడునై యేడు జన్మము లెత్తును. ఆ

హేతువు వలనఁ దన పాపము తెలిపి విధింపఁ బడిన ప్రాయశ్చిత్తము నర్చి, పిమ్మట స్త్రీలు పిల్లలు రాజు గోవులు బ్రాహ్మణులు వీరియందు మిక్కిలి కోపము లేనివాఁడుగా నుండవలయును.

---

# శ్రీ ప రా శ ర స్మృ తి.

ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### దశమాధ్యాయము.

నాలుగు వర్ణములయందు నన్నిటి యందును పాప పరిహారము న కనుకూలమైన ప్రాయశ్చిత్తముం జెప్పఁగలను. స్వభార్యకంటె నితరస్త్రీ సంగమింప దగనిది. సంగమించినఁ బవిత్రతకొఱకుఁ జాంద్రాయణము చేయవలయును. బహుళ పాడ్యమినాఁడు వ్రతమారంభించి పదునాలుగు కబళములు భుజించి, విదియ మొదలను దిన మొక్కొక కబళము తగ్గించుచు నమావాస్యనాఁ డుపవాసము చేసి మఱల శుద్ధ పాడ్యమి నాఁ డొక్క కబళము భుజించి ప్రతిదిన మొక్కొక కబళము వృద్ధిచేయవలయును. ఇది గదచాంద్రాయణ విధానము. ఆకబళము కోడి గ్రుడ్డంతటిదిగఁ జేయవలయును, ఇంతకంటె నెక్కువగఁ జేయుటవలన నగు పాపము వలన నావ్రతము చెడును గాన చంద్రలోకము గలిగించు పుణ్యమును, పాప పరిహారమును గలుగవు. ప్రాయశ్చిత్తము చేసికొనిన యనంతరము బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును. రెండు గోవులను వస్త్రముల జోడును బ్రాహ్మణులకు దక్షిణ యీ

యవలయును. చండాలి (శూద్రుని వలన బ్రాహ్మణస్త్రీయందుఁ బుట్టినది.) శ్వపాకి (క్షత్తవలన నుగ్రియందుఁ బుట్టినది.) వీండ్రితో సంగమించిన బ్రాహ్మణుఁడు బ్రాహ్మణుల యానతివలన మూఁడు దినము లుపవాసము చేసి, జుట్టుతోడ క్షౌరము చేయించుకొని, రెండు ప్రాజాపత్యములు చేసి యావును వృషభమును దక్షిణ యిచ్చినఁబవి త్రుఁడగునని పరాశరుఁడు చెప్పెను. రాజైనఁగోమటి యైనఁ జండాల స్త్రీతో సంగమించిన రెండు ప్రాజాపత్యములు చేసి గోమిథునముల దానము చేయవలయును. కాఁపు చండాలినైన, శ్వపాకి నైనఁ బొందె నేని ప్రాజాపత్య కృఛ్రము చేసి నాలుగు గోవులను, నాలుగు వృష భములను దానము చేయవలయును. ఎఱుంగక, కన్నతల్లి, ఒక తల్లి కడుపునఁ బుట్టిన తోఁబుట్టువు, స్వవర్ణ భార్యయందుఁ బుట్టిన కూఁతు రు వీరిఁ గూడిన మూఁడు కృఛ్రములు చేయవలయును. మూఁడు చాంద్రాయణములు చేయవలయును. శిశ్నము కోసికొనుటచేత శు ద్ధుఁ డగును. కన్న తల్లియొక్క యప్ప చెల్లెండ్రితో నెఱిఁగి సంగమిం చినను నిట్లే శిశ్నము ఛేదించుకొన వలయును. వారి నెఱుంగక కూ డిన రెండు చాంద్రాయణలు చేసి, పదియావులను బది వృషభములను దానము చేసిన శుద్ధి కలుగునని పారాశరుఁడు చెప్పెను. కన్నతల్లి కాక తక్కిన తండ్రిభార్యలను, తల్లిచెలికత్తెలను, సహోదరుని కూఁతు ను, గురు భార్యను, గోడలిని, సోదరుని భార్యను, మేనమామ భార్య ను, దన వంశపు స్త్రీని గూడినవాఁడు మూఁడు ప్రాజాపత్యములు చే సి గోమిథునము దక్షిణ యిచ్చినఁ బవిత్రుఁ డగును, దీన సందియము లేదు. పసులను, వెలయాలి, గేదెను, లొట్టియను, గోఁతిని, గాడిదెను బందిని గూడిన ప్రాజాపత్యము చేయవలెను. గోవుతో సంగమించిన బ్రాహ్మణుఁడు మూఁడు దినము లుపవాసము చేసి యొక యావును

దానముచేసిన శుద్ధుఁడగును. గేదె, లొట్టియ, గాడిదె, వీని నొక్కప ర్యాయము కూడినవాఁడు ఒకపగలు రాత్రియు నుపవాసము చేసిన పవిత్రుఁడగును. శత్రుసైన్యమువలన నుపద్రవము యుద్ధము, కఱవు, బహుజనులుచచ్చుట, బలాత్కారమున స్త్రీలనెత్తికొనిపోవుట, భయమువలనిపీడ, ఇట్టియాపదల నెల్లప్పుడును తనభార్యను రక్షించుకొనవలెనుగాని యుపేక్షించి తానెపరువెత్తరాదు. చండాలులతో సంపర్కముకలిగిన స్త్రీ శ్రేష్ఠులగు బ్రాహ్మణులను పదుగురను సభచేయించుకొని తనపాపము వారితో విన్నవింపవలయును. తరువాత వారిసమ్మతినిబొంది కంఠములోతుగల నూతియందు ఆవుపేడ నీళ్ళునిండఁబోసి దానియం దుపవాసముతో నొకపగలురాత్రియుండి వెలువడి మఱునాఁడు వపనముచేయించుకొని యవాన్నముఁదిని పిమ్మటమూఁడుదినము లుపవాసముచేసి నాల్గవ దినమునఁగంఠములోతు గలనీళ్ళలోనుండి యైదవదినమున శంఖపుష్పలతయును, వేరు, ఆకు, పువ్వుపండును బంగారు, పంచగవ్యములు వీనితోఁగాచిన నీరుత్రావి యాఱవదినము మొదలు ముట్టుతయగుదనుక నొంటిపూట భుజింపవలయును. వ్రతముచేయునంతకాలమును నింటికివెలుపలనేయుండవలెను. ప్రాయశ్చిత్తము చేసికొనినయనంతరము బ్రాహ్మణులకు భోజనముపెట్టి యావునువృషభమును దానముచేసిన శుద్ధికలుగునని పారాశరుఁడు చెప్పెను. నాలుగువర్ణముల స్త్రీలును, కృఛ్రము, చాంద్రాయణమును జేసిన శుద్ధులగుదురు. భూమియెట్టిదో స్త్రీయునట్టిద. కనుక ప్రాయశ్చిత్తముచేయించి చేర్చుకొనఁజనునుగాని విడువరాదు. కట్టి, కొట్టి, జడిపించి, చెరపెట్టిబలాత్కారమున భోగింపఁబడిన స్త్రీసాంతపనకృఛ్రముచేసిన పవిత్రురాలగునని పారాశరుఁడు చెప్పెను. ఏస్త్రీతలంపులేనిదయ్యును నొకపర్యాయము దురాత్ములచే భోగింపఁబడునో యాస్త్రీ

ప్రాజాపత్యము చేతను, రజోదర్శనముచేతను బవిత్రురాలగును. ఎవని
భార్య కల్లుద్రావునో వాఁడు పాపము గల సగము శరీరము కలవాఁడ
గును. అట్టిభార్యా రూపమైన సగము దేహము గల పురుషునకుఁ బ
విత్రతలేదు. ఆపురుషుఁడు గాయత్రిని జపించుచు సాంతపనకృఛ్రము
నుజేయవలెను. ఆవుపంచితము, గోమయము, పాలు, పెరుగు, నేయి,
దర్భలనీళ్ళు నీయారింటి నాఱు దినములు భుజించుటయు నొకదినము
పవాసము చేయుటయు సాంతపన కృఛ్ర మనఁబడును. భర్త చనిపో
యినను, దేశాంతరము వెడలి వార్త తెలియకుండి నను, ఏస్త్రీనివా
రించువారులేక పరపురుషునితోఁ గూడి బిడ్డలఁ గనునో పాపము చే
యుస్వభావము గల యా పాపాత్మురాలిని పరదేశము వెడలఁగొట్టవల
యును. ఏబ్రాహ్మణస్త్రీ తండ్రి మగఁడు మొదలగువారుగాక తక్కిన
పురుషునితోఁ బ్రియముగఁగూడి దేశాంతరము వెడలునో దాని నష్ట
యని బంధువులలోఁ బ్రకటింపఁదగును. అది మరల నింటికివచ్చిన వెడ
లఁగొట్టఁజనును. ఏస్త్రీ బంధువులను, పెనిమిటిని, కొడుకుల విడిచి కా
మంబుననైన శాస్త్రమెఱుంగకనైన గ్రామాంతరములఁ జిరకాల ముం
డుటకు వెడలునో దానికిఁ బరలోకము చెడును. బంధువులలో నెన్నఁ
డుఁ జేర్పఁబడదుగాన నిహలోకము మిక్కిలి చెడును. ఏస్త్రీయైనఁ బె
ద్దలయెడల నవమానబుద్ధిగాని యవివేకముగాని చెందుటవలనఁ గోపిం
చి పెనిమిటి మొదలగువారు కఱ్ఱలు మొదలగువానితోఁ గొట్టిన నొ
క్కతెయు నిచ్చవచ్చినట్లు వెడలిన నదిమరల నింటికిరావచ్చును. ఇల్లు
వెడలిన స్త్రీ పదిదినములదనుక వ్యభిచరించినట్లు వినరాకున్నఁ బ్రా
యశ్చిత్తము లేకుండఁ జేర్చుకొనఁదగునుగాని విడువఁగాదు. చెడినట్లు
వినవచ్చిన విడుచునది. విడువనియెడల మగఁడు కృఛ్రమును బంధువు
లు సగము కృఛ్రమును జేయవలయును. అట్లు ప్రాయశ్చిత్తము చేసికొ

ననివారియింట భోజనముచేసినను నీళ్ళుత్రావినను నొకదిన ముపవాస ముచేతశుద్ధుఁడగును. బ్రాహ్మణస్త్రీ కోపముచేతనైన, కొట్టుట మొదల గు కారణముచేతనైన లేచిపోయినపుడు పరపురుషునితోఁ గూడకున్న ను వెడలినపిదప నూర్ధ్వకొలఁది పురుషులతో సంగమించు నని తలంచి బంధువులు దానిని విడుతురు. ఈచెడిన బ్రాహ్మణ స్త్రీ యాపురుషు నితో నివసించుటకొఱకు మగఁడు, తల్లి, జారుఁడు మొదలయిన వె వరి యిల్లు ప్రవేశించిన నాయి ల్లపవిత్ర మగును. ఆ యిల్లంతయుఁ ద్రవ్వి పిదప బంచగవ్యము చల్లవలయును. మంటికుండలు తీసి వేయ వలెను. బట్టలును కఱ్ఱసామానులును వెనుకఁజెప్పినట్లు శుద్ధి చేయవలె ను. కొబ్బరి చిప్పలు మొదలగు పండ్ల వలన గలిగిన పాత్రముల గోవు తోఁకనీళ్ళు చల్లుటచేతను, రాగివస్తువులను బులుసుతోను. పంచగవ్య ముతోను, కంచుపాత్రములు పదిమార్లు వెలిమిడితోఁ దోముటచేతను శుద్ధిచేయువలెను. ఇట్లుపకరణముల శుద్ధిగావించి యాయింటి యజమా నుఁడు బ్రాహ్మణులచే విధింపఁబడిన ప్రాయశ్చిత్తముఁ జేసికొని యా వును వృషభమును దానముచేసి రెండు ప్రాజాపత్యములు చేయవలె ను. ఆయింటనున్న తక్కినజనుల కొకదినముపవాసమును బంచగవ్య ము పుచ్చుకొనుటయు శుద్ధిగలిగించును. వారితో వ్యవహరించువారు, ఉపవాసములు, పుణ్యవ్రతములు, స్నానము, సంధ్య, దేవతార్చనము, మంత్రజపము, వేల్మి, కనికరము, దానము, వీనిలో నొకదానిచే శు ద్ధులగుదురు. యజ్ఞములయందుఁ జమసములను పాత్రము.లవలె నాయిం టి యాకాశము, గాలి నిప్పు, భూమియందున్న నీరును, దర్భములును బవిత్రములు. వానికి నపవిత్రతగలుగదు.

# పరాశర స్మృతి.

## ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### ఏకాదశాధ్యాయము.

బ్రాహ్మణుఁ డపవిత్రపదార్థములు గలిసిన యన్నము, రేతస్సు, గోమాంసము, చండాలునియన్నము తిన్న చాంద్రాయణమనెడు కృచ్ఛ్రముచేయవలెను. రాజును, కోమటియు వీనిభుజించిన సగము చాంద్రాయణము చేయవలెను. శూద్రుఁడు నిట్లుభుజించిన ప్రాజాపత్యముచేయవలెను. పిదప శూద్రుఁడు పంచగవ్యము పుచ్చుకొనవలయును. తక్కిన మూఁడుజాతులవారును బ్రహ్మకూర్చము (నక్ష్యమాణము) పుచ్చుకొనునది. బ్రాహ్మణులు మొదలగువారు వరుసగా నొక్కటి, రెండు, మూఁడు, నాలుగు గోవులనైన బంగారమైన దానము చేయవలెను. బ్రాహ్మణుఁడెఱుంగకయైననాపదవలననైనశూద్రులయొక్కయన్నము, ఆశౌచమువచ్చినవారి యన్నము, తినఁగూడనివారియన్నము, విషసందేహముగలయన్నము, శాస్త్రముచే నిషేధింపఁబడిన యన్నము, పూర్వమెంగిలి చేయఁబడినదియునగు నన్నమును దినిన నెఱింగి కృచ్ఛ్రముచేసి బ్రహ్మకూర్చముచే శుద్ధిచేసికొనవలెను. బిడ్డలచేతను, ముంగులచేతను పిల్లులచేతను నెంగిలిచేయఁబడిన యన్నము నూవృగింజలు, దర్భలునుంచిన జలముచే ప్రోక్షించినఁ బవిత్రమగును. ఈ యర్థమున సందియములేదు. ఒకబంతిని కూరుచుండి కూడ భోజనము చేయుచుండు బ్రాహ్మణులలో నొకఁడు పాత్రమును విడిచి లేచిపోయి

నఁ దక్కినవారు తమపాత్రముల మిగిలినయన్నము తినరాదు. ఆబంతి యందుండు నే బ్రాహ్మణుఁడైన నెఱుంగక సాయెంగిలి భుజించిన సాంత పన కృచ్ఛ్రముచేసికొనవలెను. జిన్నుపాలు, తెల్లఉల్లి తెల్లవృంతాక ము, గృంజనము, ఉల్లి (లావగెదుంప) చెట్టుజిగట, దేవునిపొలమునఁ బుట్టినది, నేలతాడి, లొట్టియయొక్కయు, లేడియొక్కయు పాలు, వీ నిని ద్విజుండెఱుంగక భుజించినమూఁడుదినములుపవాసముచేసి పంచగ వ్యము పుచ్చుకొన్న పవిత్రుఁడగును. బ్రాహ్మణుఁడెఱుంగక కప్ప, ఎలు క వీనిమాంసము తిన్ననెఱింగి యొకపగలు రాత్రియు యవాన్నము ది నుటచేఁ బవిత్రుఁడగును. వేదాధ్యయనము మొదలగు కర్మలుగలవా రును పవిత్రమగు వ్రతముగలవారు నగు క్షత్రియునియొక్కయు, వై శ్యునియొక్కయు యిండ్లనెప్పుడు దేవపితృకర్మలందు బ్రాహ్మణులు భోజ నము చేయ వలయును. బ్రాహ్మణుఁడు శూద్ర సంబంధి యైన నే యి, పాలు, నూనియయును, చమురుతో వండిన పూరీలు మొద లగు భక్ష్యములును పుచ్చుకొని వెడలి యేటి యొద్దున భుజింప వలయును. ఎల్లప్పుడు మద్య మాంసముల యందాసక్తి గలిగి ర ధము గడపుట మొదలగు నీచ కృత్యములు చేయునట్టి యాశూ ద్రుని శ్వపాకుని వలె బ్రాహ్మణుఁడు దూరముగ విడువ వలయును. ఏశూద్రులు కల్లుదావక, మాంసము దినక, ద్విజులసేవయం దాస్థ గలవారై యెల్లవేళలఁ దమకువిధింపఁబడిన కర్మలయం దాసక్తిగలిగి యుందురో యట్టి శూద్రులను బ్రాహ్మణులు విడువరాదు. బ్రాహ్మణు లెఱుంగక పురుడైన, మైలయైన వచ్చిన నాలుగువర్ణములలో నేవారి యింటనైన భోజనముచేసినవారికి ప్రాయశ్చిత్తము వేఱువేఱుగ నిట్లు చెప్పవలయును. ఆశౌచముగల శూద్రునియింట భుజించిన యెనిమిది వేలమాట్లును వైశ్యునియింట భుజించిన నైదువేల పర్యాయములును,

నట్టి క్షత్రియునియింట భుజించిన మూఁడువేలమాఱ్లును గాయత్రి జపిం పవలయును. అట్టి బ్రాహ్మణుని యింట్లో భోజనముచేసినపుడు రెండు వేలపర్యాయములు గాయత్రిజపముచేతనైనను, వామదేవ్యమను సామ మొక్కమాఱు జపించుటచేతనైనను శుద్ధిజెందును. తడిలేని బియ్యము మొదలగునవియు, నావుమొక్క పాలు మొదలగునవియు, చమురును శూద్రులయింటనుండి తెచ్చి బ్రాహ్మణులయింట వంటచేసిన భుజింపఁ దగినవని మనువుచెప్పెను. బ్రాహ్మణుండాపద వచ్చినపుడు శూద్రుని యింట భోజనముచేసిన మనస్తాపము చేతను, "ద్రుపదాదివ" అను ఋక్కు నూఱుమాఱ్లు జపించుటచేతను పవిత్రుఁడగును. దాసుఁడు, నాపితుఁడు, గోపాలుఁడు, కులమిత్రుఁడు, (అర్ధికుఁడు లేక యర్ధశీలి, త్రికరణశుద్ధిగ నీవాఁడనని తెలిపికొనువాఁడు, లేక ఆత్మవేదకుఁడు) శూద్రులలో వీరియన్నము తినఁదగినది. బ్రాహ్మణుఁడు కాపుల పిల్లను పెండ్లాడి దానియందుఁ గన్నకొడుకు మంత్రరహితములైన కర్మలు కల వాఁడైన దాసుఁడనియు, లేనివాఁడైన నాపితుఁడనియుఁ జెప్పఁబడును. క్షత్రియుఁడు పెండ్లాడిన శూద్రకన్యయందుఁ గన్నకొడుకు పేరుమాత్ర మున గోపాలుఁడని తెలియఁదగును. వానియన్నము బ్రాహ్మణులు తి నవచ్చును. సంశయములేదు. తాతముత్తాతలనాఁటినుండి స్నేహితుఁ డుగానున్న శూద్రుఁడుగాని, కోమటి, వివాహమైన శూద్రకన్యయం దుఁ గన్నకొడుకుగాని కులమిత్రుఁడనఁబడును. బ్రాహ్మణుఁడు వివాహ మైన కోమటికన్యయందుకని, కర్మలుచేసినవాఁడు అర్ధికుఁడనియైన నర్ధ శీలియనియైనఁ జెప్పఁబడును. బ్రాహ్మణుడు పెండ్లాడిన రాచకన్నెయం దుఁగని సంస్కారములు చేసినవాఁడును నాత్మనివేదకుఁడనఁబడును. అ న్నము తినఁగూడనివారి కుండలయందున్న నీళ్ళు, పెరుగు, నేయి, పా లు ఇవియెఱుఁగక త్రావినవారికిఁ బ్రాయశ్చిత్తమెట్లగును. ఈపాపము

చేసి చేరిన బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు నొకదిన ముపవాసమును, బ్రహ్మకూర్చము త్రావుటయు, ప్రాయశ్చిత్తమువిధింపవలయును. శూద్రులుపవానము చేయనక్కఱలేదు. వారు దానమున పవిత్రులగుదురు ఉపవాసముచేసి బ్రహ్మకూర్చము త్రావుట శ్వపాకునినైనఁ బవిత్రము చేయఁజాలును. పంచగవ్యములనఁబడు ఆవుపంచితముఁ గోమయము, ఆవుపాలు, పెరుగు, నేయి ఈయైదును దర్భజలమును బవిత్రములుగను క పాపమును బోఁగొట్టునని చెప్పఁబడినవి. నల్లనియావుపంచితమును, తెల్లనియావుయొక్క పురీషమును, రాగిరంగుగల యావుపాలును ఎఱ్ఱనియావు పెరుగును, పచ్చనియావు నేయియును స్వీకరింపఁదగును. వేరురంగులుగలయావులు దొరుకకున్ననైదును బచ్చనియావువే గ్రహింపఁదగును. ఆవుపంచిత మొకపలమును, గోమయము బొటనవ్రేలిమిాఁది కణుపంతయును, క్షీర మేడుపలములును, పెరుగు మూఁడు పలములును, నేయిరొకపలమును, దర్భజల మొకపలమును గ్రహింపవలయును. గాయత్రితో గోమూత్రమును, « గంధద్వారామ్ '' అను ఋక్కుతో గోమయమును, « ఆప్యాయస్వ '' అనుమంత్రముతో పాలును, « దధిక్రావణ్ణః '' అనుమంత్రముతో పెరుగును, « శుక్రమసి'' యనుమంత్రముతో నేయియును, « దేవస్యత్వా '' అనుమంత్రముతో దర్భలనీరును గ్రహించి బవిత్రములైన వీని నగ్నిచేరువ నుంచవలయును. « ఆపోహిష్ఠా '' అను ఋక్కులతోకలిపి « మానస్తోకే ,, అను ఋక్కుతో నభిమంత్రింపవలయును. ఈపంచగవ్యమును ఏడింటికిఁ దక్కువకానివియు, కొనలుకోయనివియు, చిలుకరంగుగలవియు నైనదర్భలతో గ్రహించియథా శాస్త్రముగా హోమము చేయవలయును. «ఇరావతీ,ఇదంవిష్ణుః, మానస్తోకే, శమ్'' అను శబ్దమాదియందుఁ గల శమ్నో దేవీ మొదలగునది యొకటి, ఈఋక్కులతోనును హోమము చేసిమిగి

లిచని ద్విజులు త్రావుదురు. కలుపుట, తఱుచుట, ఎత్తుట, త్రావుట ఈపనులయందు ఓంకారమే యుచ్చరించు చుండవలెను. ఈబ్రహ్మ కూర్చము ప్రాణులదేహమునందు చర్మమును, నెముకలను, పొంది యున్న పాపము నంతను ప్రజ్వలించిన అగ్నికట్టెలను వలె భస్మము చేయును. మూఁడు లోకములయందు నీపంచగవ్యము దేవతలు ప్రవే శించి యుండుటచేత పాపము పోఁగొట్టును. గోమూత్రమున వరుణుండు ను, గోమయంబున నగ్నియు, పెరుగు నందు గాలియు, పాలయందు చంద్రుఁడును, నేతియందు సూర్యుడు నుందురు. త్రావుచుండ నోటి నుండి జారి భోజన పాత్రమునఁ బడిన నీరు త్రావకూడదనియెఱుఁగవ లయు. త్రావెనేని చాంద్రాయణము చేయవలెను. నూతి యందును చెఱువు నందును బడినయెమ్ముకలు, త్రోళ్ళుమొదల గునానిని కుక్క న క్క, కోతి, మనుష్యుఁడు కాకి, ఊరబంది, గాడిదె, లొట్టియ, గవయ ము (ఆవువలెనుండు నడవి మృగము) ఏనుఁగు, నెమలి, కణుజు, ఖడ్గ ము, పులి, ఎలుగు, సింహము, ఈజంతువులు పడి మునిఁగి చచ్చిన వా నిశవములనుజూచి, యపవిత్రములయిన యా నీళ్ళ స్నానము చేసినను, దాహముపుచ్చుకొన్ననునందఱును క్రమముగ నీవిధమున ప్రాయశ్చిత్త ముచేసికొన వలయును. బ్రాహ్మణుఁడుమూఁడుదినములు రాజురెండుది నములను, కోమటి యొకదినమును నుపవాసము చేయవలెను. శూ ద్రుఁడు పగలు మాత్రము భుజింప కుండుట వలన శుద్ధుఁడగును. పర పాకనివృత్తుఁడు పరపాకరతుఁడు. (అపచుఁడు చెప్పఁబడఁగల లక్షణము గలవారు) వీరి యన్నము తిన్న బ్రాహ్మణుఁడు చాంద్రాయణముచేసి కొన వలయును. అపచునికొఱకు దానము చేసినదాతకుఫలములేదు. ఇచ్చినవాఁడు పుచ్చుకొన్నవాఁడు నిద్దరు నరకమును బొందుదురు. వివాహకాలము నగ్నిసంపాదించుకొని యాత్మారోపణము చేసి వైశ్వ

దేవాదులు చేయనివాఁడు పరపాక నివృత్తుఁ డనఁబడును. తానను దిన మౌదయమున లేచి వైశ్వ దేవాదులు చేసికొనియు నితరుల యన్నము తినుటచే బ్రతుకువాఁడు పరపాకరతుఁడు. వివిభృిఁడు గృహ స్థాశ్రమ మును పొంది యితరులకన్నము పెట్టక తానె తినునో వాఁడపచుఁడని ధర్మముల నిజమెఱింగిన మునులు చెప్పిరి. ఆయాయుగంబుల మాఱు చుండెడి ధర్మంబులం గాలవశత ననుష్ఠించు నప్పటప్పటి ద్విజులు నిందింపఁ దగరు. ఊ అనుటచే బ్రహ్మవేత్తకు మనసునఁ బీడ గలిగిం చినవాఁడును, విద్యా వయోవృద్ధుఁడగు వాని నీవని మాటలాడిన వాఁడును, స్నానము చేసి ప్రొద్దుగుంకువఱకు భోజనము చేయకుండ నుండి రాత్రి నమస్కారము చేసి తమ యపరాధము క్షమింపుమని వేఁడుకొన వలయును. అట్టివారిని గడ్డిపరకతో నైనఁ గొట్టినను, మెడ ను బట్టతో నైనఁ గట్టినను వాదము చేసి గెలిచినను, నమస్కరించి బ్రతిమాలు కొనవలయును. వధింపఁ గఱ్ఱయెత్తిన నొకదినమును, నేలఁ బడఁ ద్రోచిన మూఁడుదినములు నుపవాసము చేయవలెను. దెబ్బతగిలి రక్తము బయలు వెడలిన నతికృచ్ఛ్రమును, రక్తమురాక లోపల గడ్డకట్టిన కృచ్ఛ్రమును చేయవలయును. అతికృచ్ఛ్రము చేయు వాఁడు తొమ్మిది దినములు పట్టెఁడు పట్టెఁడన్నము తిని మూఁడుదిన ము లుపవాసము చేయవలయును. అది యతికృచ్ఛ్ర మనఁబడును. అన్ని పాపములకు మేళనము సంప్రాప్తమైన పదివేల పర్యాయములు గాయత్రి జపించుట యుత్కృష్టమైన ప్రాయశ్చిత్తమగును.

# శ్రీ పరాశరస్మృతి.

ఆంధ్రము.

## ప్రాయశ్చిత్తకాండము.

### ద్వాదశాధ్యాయము.

చెడ్డకలగన్నను, కక్కుకొన్నను, క్షౌరము చేయించుకొన్నను, సురతము చేసినను, శ్మశానధూమ మాఘ్రాణించినను స్నానము చేయవలయును. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులును నెఱుఁగక మూత్ర పురీషములును, కల్లును తాఁకిన యన్నము తిన్న తిరిగి యుపనయనము చేయుంచుకొనవలయును. ఇట్టి చర్మమును, ముంజతృణముతో పేనిన మొలత్రాడును, దండమును, భిక్షయును, వ్రతములును ద్విజులకు మఱలఁ జేయఁబడు నుపనయనములయం దావశ్యకములు కావు. ఎఱుంగక మూత్రపురీషములు తాఁకిన యన్నము తిన్న శుద్ధికొఱకు ప్రాజాపత్యము చేసి పంచగవ్యముతోనె స్నానము చేసి పంచగవ్యము పుచ్చుకొన్నఁ బవిత్రుఁడగును. నీళ్ళయం దురుకుట, అగ్నియందుఁ బడుట, కొండల మీఁదినుండి క్రిందఁబడుట, మహాప్రస్థానము వెడలుట, భోజనము మానుట ఈ నైదు విధములలో దేని చేతనైన మృతినొందుటకు యత్నించి మఱలిన వారికి శుద్ధి యెట్లుగ విధింపఁ బడును. రాజు, కోమటి, కాపును క్రమముగ రెండు ప్రాజాపత్యములు చేయుట, పుణ్యతీర్థ ప్రయాణము, పదియావులు నొక వృషభమును దానము చేయుట వీని వలన శుద్ధులగుదురు. బ్రాహ్మణునికి వ్రతము చెప్పఁగలను. బ్రాహ్మణుఁ డడవికి వెడలి నాలుగు

త్రోవలు కలసినచోట జుట్టుతోడ క్షౌరము చేయించుకొని రెండు ప్రాజాపత్యములు చేసి యావును వృషభమును దానము చేసిన పవి త్రుఁ డగునని పారాశరుఁడు చెప్పెను. ఆగ్నేయము, వారుణము, బ్రా హ్మణము, వాయవ్యము, దివ్యము అని యైదు స్నానములు పవిత్రము లని విద్వాంసులు చెప్పుదురు. విభూతి పూసికొనుట యాగ్నేయ స్నా నము, జలమున మునుంగుట వారుణ స్నానము; « ఆపోహిష్ఠా » అ ను ఋక్కులతో జలము చల్లుకొనుట బ్రాహ్మస్నానము, ప్రొద్దు గ్రుంకునపుడు ఆవులు వెడలుచుండ నెగసిన ధూళి నునికి వాయవ్య స్నానము; ఎండతోఁ గూడిన వాననీటితో నొడలు దడపుట దివ్యస్నా నము; అట్టి స్నానము చేసిన మనుష్యుఁడు గంగానది యందు స్నాన ము చేసిన ఫలము నొందును. స్నానము చేయ వెడలుచున్న ద్విజుని సమస్త దేవతలును పితృసంఘమును దప్పిచే బడలి జలము గోరుచు వా యురూపమున వెంబడింతురు. వారు ముందుగ బట్ట పిడిచిన నాసమా ని పోవుదురు, కాన పితృ తర్పణము చేయకమున్న బట్ట పిండరాదు. రోమ కూపములయందుంచిన తిలలతో పితృతర్పణము చేసినవాఁడు రక్తముతో పురీషముతో తర్పణము చేసిన పాపముఁ బొందును. స్నా నముచేసి తడి వెండ్రుకల దులిపినవాఁడును, స్నానము చేసి తడి బట్టల తో మూత్రపురీషములు విడిచిన వాఁడును స్నానముకంటె నితర కా లమున నీటి నడుమ నిలిచి యాచమనము చేయువాఁడును దైవ పిత్ర్య కర్మలు చేయఁదగరు. బట్టతో తలయైన, కంఠమైన కప్పుకొనిగాని, కచ్చ విడిచిగాని, జుట్టు విరియబోసి కాని జన్నిదము లేకగాని యాచ మనము చేసినవాఁ డపవిత్రుఁడగును. మొఱకను గూర్చుండి నీళ్ళందు కాని నీటఁ జినుకులు పడునట్లును, నీటనుండి మెఱకఁ జినుకులు పడు నటును నాచమనము చేయరాదు. నీటిని మెఱకను రెంటిని తాఁకుచు

నాచమనము చేసినవాఁడు రెంటను పవిత్రుఁడగును. స్నానము చేసియును, దాహముపుచ్చుకొనియును, దుమ్మినప్పుడును, నిద్రించిన వేళను, భోజనముచేసియును, వీధిలోనికి వెడలివచ్చి నపుడును, బట్ట కట్టుకొని నపుడును, రెండుమారులాచమనముచేయవలయును. తుమ్ముట, ఉమియుట, దంతముల యెంగిలి, అసత్యము, పాపాత్ములతో మాటాడుట, ఇవిజరిగిన కుడిచెవి స్పృశింపవలెను. అగ్ని జలము, వేదములు, చంద్రుఁడు, సూర్యుఁడు, వాయువు వీరందఱు బ్రాహ్మణుని కుడిచెవియందే యున్నారు. పగటిస్నానము సూర్యుని కిరణములచేఁ బవిత్రము చేయఁబడినదై వన్నెకెక్కును. గ్రహణ కాలమునందు తప్ప రాత్రి స్నానము ముఖ్యముగాదు. గ్రహణము పట్టినపుడు రాత్రిస్నానము, దానము, మంత్రజపము, హోమము చేయవచ్చును. ఇతరకాలముల రాత్రిపవిత్రముకాదు. కాన స్నానము మొదలగునవి చేయరాదు. వాయువులును వసువులును రుద్రులును, ఆదిత్యులును, దేవతలును, గ్రహణకాలమునచంద్రునిఁబొందుచున్నారు; గావుననప్పుడుదానముచేయవలయును. కళ్యమున రాశి చేసినపుడును, పెళ్లియందును, సంక్రమణమందును, గ్రహణమునందును మాత్రము రాత్రిదానము చేయవచ్చును. ఇతరకాలముననిట్లు చేయరాదు. గ్రహణవేళ యందువలెనె, కొడుకు పుట్టినపుడును, యజ్ఞమునందును, మరణకాలమునందును, రాత్రియందును దానము ముఖ్యము. మఱియొకప్పుడు రాత్రిదానము కూడదు. రాత్రి నడిమిజాములు రెండును మహానిశయని తెలియనగు. రాత్రి తొలిజామునను తెల్లవారుజామునను పగటియందు వలెనె స్నానము చేయవచ్చును. శ్మశానమున నున్న చెట్టు, శ్మశానము, యూపస్తంభము, మాలవాఁడు, సోమలత యమ్మినవాఁడు, వీనిని తాఁకిన బ్రాహ్మణుఁ డాబట్ట, లతోనె రాత్రియందును స్నానము చేయవలెను. ఎముక శిత్రిపోయు

టకుఁ బూర్వ మేడ్చిన స్నానము చేయవలెను. అనంతరము పది దిన ములలోపల రోదనము చేసిన నాచమనము చేయవలయును. సూర్యచంద్ర గ్రహణ కాలంబుల నన్ని యుదకములును గంగతో సమానములు; కావున స్నానములు దానములు మొదలగు కర్మలకుఁ దగిన వని చెప్పఁ బడినవి. దర్భలతో నీళ్ళు చల్లుకొని చేయు స్నానమును, దర్భలు జుత్తైన వ్రేలనుంచుకొని చేసెడు నాచమనమును, దర్భలతో నెగచల్లుకొనఁ బడిన నీరును సోమము త్రాగుటతో సరియగును. ఔపాసనములేనివారును, సంధ్యావందనము చేయునివారును, వేదము చదువనివారును వారందఱు శూద్రులనిచెప్పఁబడుదురు. కావున శూద్రత్వమువలన వెఱచిన బ్రాహ్మణుఁడంతయుంజదువ సాధ్యముగాకున్న కొంతయైనవేదము ముఖ్యముగఁజదువుకొనందగును. ఎల్లప్పుడు శూద్రుల యన్నముదినిబలిసియుండినవాఁడు వేదములుచదువుచున్నను, జపహోమములుచేయుచున్న ను త్తమలోకమును బొందఁడు. శూద్రుని యన్నమును, శూద్రునితో నొకయింట నుండుటయు, వానితో నొక యాస్తరణమునఁ గూర్చుండుటయు, వాని వలనఁ బుణ్య పాపములు తెలిసికొనుటయు, బ్రహ్మ వర్చసముచే మెఱయుచున్న వాని నైన నరకమునం బడఁ ద్రోయును. ఎవఁడు కాపు దానిచేత నన్నము వండించుకొనునో, ఎవనికి శూద్రస్త్రీ భార్యగా నుండునో వాఁడు కవ్య హవ్యములు చేయఁ దగఁడు. ఆ బ్రాహ్మణుఁడు నరకమును బొందును. మయిల, పురుడు వచ్చిన వారి యన్నము చేతను, శూద్రుని యన్నము చేతను దేహముఁ బోషించుకొనువా రేపుట్టువు పుట్టుదురో నేనది యెఱుంగను. పండ్రెండు జన్మముల గ్రద్దయు, పది జన్మములఁ బందియు, నేడు జన్మములఁ గుక్కయు నగునని మనువు చెప్పెను. దక్షిణ

యం దపేక్షచేత శూద్రునికై నేయిమొదలగు దాని హోమము చేసిన బ్రాహ్మణుఁడు, శూద్రుఁడును, ఆశూద్రుఁడు బ్రాహ్మణుఁడు నగుదురు. మాటలాడకుండ భోజనము చేయ వ్రతమవలంబించి యాకాలమున మాటాడిన బ్రాహ్మణుఁడు మిగిలిన యన్నమును భుజింపవలదు. పాత్రమున నన్నము నగము తిని యాపాత్ర మెత్తి నీళ్ళుఁ త్రాగిన బ్రాహ్మణుఁడు కర్మలుచేసిన దేవతలకు పితరులకును దృప్తి కలుగదు. తన్ను నరకమునఁ బడద్రోసి కొనును. ఒక బంతిని గూర్చుండిన తన తోడి బ్రాహ్మణులు భోజనము చేయుచుండ ముందె తన పాత్రమును విడిచిన వాఁడు తెలివి లేని వాఁడును, అతి పాపుఁడును, బ్రాహ్మణులఁ జంపువాఁడు నని చెప్పఁబడునుగద. తద్దినములు మొదలగు వానియందు బ్రాహ్మణులు భుజించిన పాత్రములు తీయకుండ స్వస్తి వాచనము చేసిన దేవతలు తనివిఁ జెందరు. అట్లె పితరులు నాశలేని వారగుదురు- స్నానము, జపము, హోమము చేయకుండ భుజింపరాదు ఆకుల వెనుక భాగముననను, రాత్రియందు దీపము లేకుండగను తినరాదు. గృహస్థు కుటుంబమున దయగల వాఁడయ్యెను, తానుపోషింపఁదగిన వారిం బ్రోచుటకు యజ్ఞములు చేయించుట ధర్మ వృత్తి నై యూహింప వలయును. ఇట్లయిన న్యాయమున నడచువాఁడై పరలోక బుద్ధి గలవాఁడగును. న్యాయమగు వృత్తిచే గడింపఁబడిన ధనముచేతఁ దన్నుఁ దన వారిని రక్షించుకొనఁదగును. అన్యాయమున సంపాదించుకొని బ్రతుకువాఁడు అన్ని కర్మలకు వెలి చేయఁబడును. అగ్ని చయనము చేసిన వాఁడును, పుల్లావును, సత్రము వేసిన వాఁడు రాజు, సన్యాసి, మహా సముద్రము వీనిని చూచిన మాత్రమునఁ బవిత్రత కలుగును. కాన నెల్లప్పుడు చూడవలయును. అరణి (నిప్పు మథించెడు దారువు) నలపిలి, మంచి గంధము, కెంపులు, మొదలగు మంచిరత్నములు, నేయి,

నువ్వులు, ఇఱ్ఱి చర్మము, మేక వీని నింట రక్షింప వలయును. నూఱా వులు, నొక యాబోతును గట్టఁ బడకుండ నెంత పొలమున సుఖముగ నుండునో దానికిఁ బదియంతలు భూమి గోచర్మమని చెప్పఁ బడును ఈగోచర్మ పరిమితమైన భూమిని దానము చేసిన మనుష్యుఁడు మనో వాక్కాయములు వ్యాపారము వలనఁ బుట్టిన బ్రహ్మ హత్య మొద లగు నన్ని పాపములచే తను విడువఁ బడును. గొప్ప కుటుంబము గలి గి నిరుపేదవై చాలవేదము చదివిన వానికొఱకుఁ జేయఁబడిన దాన ము మహాఫలము గలిగించును. బావులు, నూతులు, చెఱువులు త్రవ్వించినను, అనేక వాజపేయములు, కోటి గోదానములు చేసినను బ రుల భూమి యన్యాయముగఁ బుచ్చుకొన్నవాఁడు పవిత్రుఁడు కాఁడు. ముట్టయినది మొదలు పది నెనిమిది దినములకు లోనుగ మఱల రజస్సు కనఁబడిన స్నానము మాత్రము చేయవలెను. పిదప రజోదర్శనమైన మూఁడు దినములు వెలుపల నుండఁ జనునని యుశనసుఁడను ముని ప లికెను. పతితుఁడు, రజస్వల, ప్రసవమైన స్త్రీ, చండాలుఁడు, వీండ్రకు వరుసగ నొకటి, రెండు, మూఁడు, నాలుగు కాళ్ళను నెడముండ వలయు ను. అంతకంటెఁ జేరువై తాకకున్న నాబట్టలతో స్నానము చేయవలెను. ఎట్టుంగక తాకిన స్నానము చేసి సూర్యుని జూడవలెను. ఏబ్రాహ్మ ణుఁడు చేతులుండఁగా వివేకము లేక వంగి నోటితోనె నీళ్ళు త్రావునో వాఁడు కుక్కయై పుట్టును. ఏపురుషుఁడు కోపావేశంబున భార్యతో సంగమించిన మాతృగమనము చేసినవాఁడ నని శపథము చేసి పిదప మఱియొకప్పుడు దీనియందు వాంఛఁ జెందునో వాఁడు బ్రాహ్మణుల న డుమఁ దన పాపము విన్నవించుకొని నే నప్పుడలసి యున్నాను; నా మా టమీాఱిన కినుకవచ్చినది; దాని యెడఁ దప్పు లేకున్నను పొరపాటున వి వేకము విడిచితిని; ఆఁకలి, డప్పి, జడుపు వీనిచే నొగిలియుండుటచే ని

ట్లాన పెట్టితిని గాని తెలిసి కాదు ; కనుక దయచేసి ప్రాయశ్చిత్తము
విధింపుఁడని ప్రార్థింప వలయును. వీఁడును ఇచ్చెదనని చెప్పి యాశ
తో వచ్చిన బ్రాహ్మణున కీయకున్న వాఁడును, కాశీయాత్రి మొదల
గు పుణ్యము చేయఁ దలంచి మానినవాఁడును నీ ముగ్గురు ననుదినము
ను మూఁడు వేళల రెండు మహా నదులు కలియు చోట స్నానము చే
యుచు మూఁడు దినము లుపవాసము చేసిన శుద్ధులగుదురు. పిదప నొ
క యావును దానము చేసి పదుగురు బ్రాహ్మణులకు భోజనము పెట్ట
వలెను. విధింపఁ బడిన కర్మలు చేయక, నిషేధింపఁ బడిన వాని జేయు
చుండు బ్రాహ్మణుని యింట భోజనము చేసిన ద్విజుఁ డొకదిన ము
పవాసము చేయవలయును. మంచి నడవడి గల విప్రునియింట నైన వే
దాంత నేత్తయగు బ్రాహ్మణుని యింట నైన భోజనము చేసిన వాఁ
డొక దినములోని పాపము వలన విడివడును. మరణ కాలమున కక్కు-
కొనుట, మూత్రము విడుచుట మొదలగు నవి జరిగినను, మంచము
మీఁద మృతి నొందినను, వాకిటనుండియైన, ప్రసవమైయైన మృతి
నొందినమూఁడు కృచ్ఛ్రములు చేయవలయును. పదివేల పర్యాయము
గాయత్రి జపియించుటయు, ఇరునూఱు ప్రాణాయామములు చేయుట
యు, పుణ్యతీర్థమునందు స్నానము చేసి తలయారిన తరువాత మఱల
స్నానము చేయుచు నిట్లు పండ్రెండు స్నానములు చేయుటయు, తీర్థ
యాత్రి చేయు నుద్దేశమున రెండామడ ప్రయాణము చేయుటయు
నివి కృచ్ఛ్రమునకు నాలుగు ప్రత్యామ్నాయములని చెప్పఁ బడినవి.
గృహస్థుఁడు బుద్ధిపూర్వకముగ నేల శుక్లము పడునట్లు చేసిన మూఁడు
ప్రాణాయామములు చేసి సహస్ర గాయత్రి చేసికొన వలయును.
నాలుగు వేదములు చేసిన విప్రుఁడు బ్రహ్మహత్య చేసిన వానికి సము
ద్రము నందలి సేతువు నుద్దేశించి యాత్రియధా శాస్త్రముగఁ జేయుట

ప్రాయశ్చిత్త మని బోధింప వలయును. గొడుగు, పాదరక్షలును లేక సేతు యాత్రచేయుచుఁ ద్రోవలో శాస్త్రవిరుద్ధముగ నడచువారిని విడిచి నాలుగు వర్ణముల వారివలన భిక్షమెత్తుకొనవలయును. నేను పాపము చేసితిని; గొప్పపాపము చేసినవాఁడను; బ్రాహ్మణుని చంపినాఁడను. భిక్షముగోరి యింటి ద్వారము దగ్గిర నున్నాను. ఇట్లు గోవులదొడ్డి, అడవి, ఊళ్ళు, పట్టణములు, ఆశ్రమములు, కొలఁకులు, ఏళ్లు, ఊటలు, వీనియందుఁ దన పాపము వెల్లడి చేసికొనుచు పవిత్రమైన సముద్రమును బొంది పదియామడ వెడల్పును, నూఱామడ పొడవును గలిగి శ్రీరామచంద్రుని యాజ్ఞచే నలుఁడను వానరుఁడు సంతనగఁ గట్టిన సముద్రమునందలి కట్టను జూచిన బ్రహ్మహత్యతొలఁగును. సేతువును జూచి నిర్మల చిత్తుఁడై సముద్రమున స్నానము చేయవలయును. భూమిని బాలించు రాజశ్వమేధ యాగమైనఁ జేయవలయును. వెండియు వచ్చి కాపురముచేయ నిల్లు చేరినపుడు బిడ్డలతో, బ్రాహ్మణులతో, సేవకులతో భోజనము చేయవలయును. నాలుగు వేదములు తెలిసిన బ్రాహ్మణునకు గోవుల నూటి నొకటిని దానముచేసి బ్రాహ్మణులచే దయతో పాపము లేనివాఁడ వైతివని దీవింపఁ బడిన బ్రహ్మహత్యాది దోషము పోవును. సోమి దేవియగు సతిని చంపినవాఁడు బ్రహ్మహత్యకుఁ జెప్పఁబడిన ప్రాయశ్చిత్తము చేసికొనవలయును. కల్లుఁ ద్రావిన బ్రాహ్మణుఁ మహానదీతీరమునకు వెడలి చాంద్రాయణము చేసి బ్రాహ్మణులకు భోజనము పెట్టి యావును వృషభమును దానము చేయవలెను. సారా యొక్క సారి యైనఁ ద్రావినవాఁ డిహపరలోకము లకుఁ దన్ను హతుని జేసికొనును. కనుక వాఁ డగ్నితో సమాన రూపము పొందనుక మఱఁగఁ బెట్టఁ బడిన సారాయును త్రావి చావవలయును.

బ్రాహ్మణుని సువర్ణము దొంగిలించిన వాఁడు తానే రోఁకలి పట్టుకొని రాజు నొద్దకు వెడలి తన పాపము తెలిపి కొట్టుమని కోరవలయును. తరువాత రాజు రోఁకటితో వాని నొకమాటు కొట్టవలయును. చావకున్నను రాజుచేత విడువఁబడి వాఁడు పవిత్రుఁడె యగును. బుద్ధిపూర్వకముగ దొంగతనము చేయఁబడిన వధింపఁ దగును గాని ప్రమాదము వలన జరిగిన యెడల వధింపరాదు. నీట వేసిన నూనె చుక్కక్రిమ్ముకొని నట్లు పతితునితోడఁ గూర్చుండుట, పరుండుట, నడచుట, మాటలాడుట, భోజనము చేయుట ఈ వ్యాపారముల వలన పాపము లంటుకొనును. చాంద్రాయణము, యవాన్నము భుజించుట (తులాపురుషమును) గోవుల వెనుక నడచుటయును, సమస్తపాపముల నశింపఁ జేయఁజాలును. (తులాపురుషమనఁగ, తైలకపిండి, పచ్చివస్తువులు, మజ్జిగ, నీరు, పిండి యీ యైదు నొక్కొకదినము భుజించి మూడు దినము లుపవాసము చేయుట.) ఇది పరాశరుఁ డైదువందల డెబ్బది శ్లోకములచే ధర్మశాస్త్రము సంక్షేపించి చేసిన శాస్త్రము. స్వర్గమును పొందఁగోరువాఁడు వేదములవలె నీ ధర్మశాస్త్రమును పూనికతో ముఖ్యముగఁ జదువవలయును.

పరాశర స్మృతి సర్వమును సంపూర్ణము.